News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :59 | ఖమ్మం | మంగళవారం, ఏప్రిల్ 16, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

### పాలమూరు పేదింటి రైతుబిడ్డను...

## నేను ముఖ్యమంత్రి అయితే ఎందుకు ఓర్వలేకపోతున్నారు?

- మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్న రేవంత్ రెడ్డి
- పేదలు, బీసీ కులాలకు టికెట్లు ఇచ్చామన్న ముఖ్యమంత్రి
- బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందం పెట్టుకున్నాయని ఆరోపణ
- మంత్రులు రోజుకు 18 గంటలు కష్టపడుతున్నారని కితాబునిచ్చిన ముఖ్యమంత్రి
- తనపై కోపం ఉంటే తనతో కొట్లాడాలన్న రేవంత్ రెడ్డి
- అగస్ట్ లోగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న ముఖ్యమంత్రి



సీకే న్యూస్ హైదరాబాద్ : 'పాలమూరు బిడ్డను... రైతు బిడ్డను... పేదింటి బిడ్డను... అలాంటి నేను ముఖ్యమంత్రిని అయితే ఎందుకు ఓర్వలేకపోతున్నారు? ఎప్పుడూ దొరల బిడ్డనే ముఖ్యమంత్రి కావాలా? ఆ తర్వాత మనవడు కావాలా? పాలమూరు బిడ్డ మాత్రం కావొద్దా? మా ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునే శక్తి మాకు లేదా? కాగితాలపై సంతకం చేసే సత్తా మాకు లేదా?' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నారాయణపేటలో ఏర్పాటు చేసిన జనజాతర సభలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో దొరలకు టిక్కెట్లు ఇవ్వలేదని... అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. పేదలు, బీసీ కులాలకు టిక్కెట్లు ఇచ్చామన్నారు.

**మాదిగలకు ప్రాధాన్యత ఇచ్చాం**

అధికారంలో ఉన్నప్పుడు మాదిగలకు అన్యాయం చేసింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు.

వివరాలు 2లో..

# మీడియాతో మాటలేంటి?

### కోర్టు ఆవరణలో మాట్లాడడంతో కవితపై న్యాయమూర్తి ఆగ్రహం

- ఏదైనా చెప్పాలనుకుంటే విచారణ సమయంలో చెప్పాలని ఆదేశం
- సీబీఐ కేసులో కవితకు తొమ్మిది రోజుల జ్యుడీషియల్ కస్టడీ
- 14 రోజులు అడిగిన సీబీఐ.. ఈ నెల 23 వరకు విధించిన కోర్టు
- గర్భకోశ సమస్య, హైబీపీ, అల్సర్‌తో బాధపడుతున్నా.. బెయిల్ ఇవ్వండి
- కవిత పిటిషన్.. 22న విచారిస్తామన్న న్యాయమూర్తి
- ఇది సీబీఐ కస్టడీ కాదు.. బీజేపీ కస్టడీ: మీడియాతో కవిత



సీకే న్యూస్ హైదరాబాద్ :ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి మందలించారు. కోర్టు ఆవరణలో కవిత మీడియాతో మాట్లాడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడురోజుల సీబీఐ కస్టడీ ముగిసిన కవితను సోమవారం న్యాయస్థానంలో హాజరుపరచగా.. కోర్టు హాలులోకి వచ్చేముందు, వెళ్లేముందు ఆమె మీడియాతో మాట్లాడారు. "ఈ కేసులో కొత్తగాం ఏమీ లేదు. రెండు సంవత్సరాల నుంచి అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడుగుతున్నారు. ఇది సీబీఐ కస్టడీ కాదు.. బీజేపీ కస్టడీ. బయట బీజేపీ వాళ్లు మాట్లాడే మాటలనే మళ్లీ లోపల సీబీఐ వాళ్లు అడుగుతున్నారు" అని కవిత వ్యాఖ్యానించారు. దీంతో కవిత వ్యవహార శైలిపై న్యాయమూర్తి కావేరీ బవేజా ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా స్టేట్‌మెంట్లు కోర్టులో ఇస్తే ఎలా? అని ప్రశ్నించారు. "ఆమె ఏం చెప్పాలనుకుంటున్నారో విచారణ సమయంలో చెప్పమనండి. అంతేతప్ప.. కోర్టు ప్రాంగణంలో మీడియాతో మాట్లాడితే ఎలా? కోర్టు ఆవరణలో ఇలా మాట్లాడడం సరికాదు. ఒకవేళ మీడియాతో మాట్లాడాలనుకుంటే కోర్టు బయట మాట్లాడమని చెప్పండి" అని కవిత తరఫు న్యాయవాది మోహిత్‌రావుకు న్యాయమూర్తి సూచించారు.

**23 వరకు జ్యుడీషియల్ కస్టడీ..**

కవితను సోమవారం ఉదయం 10 గంటలకు కోర్టులో హాజరు పరచగా.. ఆమెకు న్యాయమూర్తి ఈ నెల 23 వరకు తొమ్మిది రోజులపాటు జ్యుడీషియల్ కస్టడీ విధించారు. కవిత మూడురోజుల కస్టడీ ముగియడంతో న్యాయస్థానంలో ప్రవేశ పెట్టిన సీబీఐ.. ఆమెకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించాలని కోరింది. అయితే.. ఢిల్లీ మద్యం కేసులోనే కవితకు ఈ నెల 23వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ గతంలోనే కోర్టు తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో సీబీఐ కేసులో సైతం ఆమెకు న్యాయమూర్తి తొమ్మిదిరోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు. ఈ నెల 23న మళ్లీ న్యాయస్థానం ఎదుట హాజరు పరచాలని ఆదేశించారు. కాగా, కవిత మూడురోజుల సీబీఐ విచారణకు సంబంధించి 11 పేజీల రిపోర్టుకు దర్యాప్తు సంస్థ కోర్టుకు సమర్పించింది. సీబీఐ తరఫున న్యాయవాది పంకజ్‌కుమార్ వాదనలు వినిపిస్తూ.. మద్యం కేసుకు సంబంధించిన ఆధారాలు, సహ నిందితుల వాంగ్మూలాలు ముందు పెట్టి మరీ కవితను ప్రశ్నించామని తెలిపారు. కానీ, విచారణకు ఆమె సహకరించలేదని, సరైన సమాధానాలు చెప్పలేదని న్యాయస్థానానికి వెల్లడించారు.

**ఆధారాలు ముందు పెట్టి ప్రశ్నించినా..**

"నిందితుడు గోరంట్ల బుచ్చిబాబు మొబైల్ ఫోన్లలో లభించిన వాట్సాప్ సంభాషణలు, సాక్షులు, అప్రూవర్ల స్టేట్‌మెంట్ల ఆధారంగా కవితను ప్రశ్నించాం. మహబూబ్‌నగర్‌లో భూమి కుంభకోణం పేరుతో డబ్బు మళ్లింపు, ఆమ్ ఆద్మీ పార్టీకి విజయ్ నాయర్, ఇతర నిందితుల ద్వారా రూ.100 కోట్లు మళ్లించడం, ఆ డబ్బును ఇతరుల నుంచి వసూలు చేయడంలో కవిత పాత్రపై ప్రశ్నించాం. శరత్ చంద్రారెడ్డి నుంచి తీసుకున్న రూ.14 కోట్ల

వివరాలు 2లో..

### యూపీలోని కుటుంబ స్థానాన్ని వదిలి కేరళలో కొత్త స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నారు



- పలక్కాడ్ సభలో పరోక్షంగా విమర్శలు గుప్పించిన ప్రధాని నరేంద్రమోదీ
- కాంగ్రెస్ ఎన్నికల్లో గెలవడం కోసం దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడిన సంస్థ రాజకీయ విభాగంతో కలిసిందని ఆరోపణ
- సహకార బ్యాంకు కుంభకోణంపై రాహుల్ గాంధీ మాట్లాడటం లేదని విమర్శ
- సహకార బ్యాంకు కుంభకోణంపై కేరళ సీఎం అబద్ధాలు చెబుతున్నారన్న ప్రధాని

వివరాలు 2లో..

### కేంద్రంలో మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో బీజేపీ అండగా ఉంటుంది



- ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నేతలను అడుగడుగునా ప్రశ్నించాలన్న కిషన్ రెడ్డి
- ఓటేయమని బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ప్రచారానికి వస్తే నిలదీయాలని సూచన
- కేంద్రం ఇచ్చిన నిధుల నుంచి కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులు రైతులకు ఇవ్వాలని డిమాండ్

వివరాలు 2లో..

### ఆ వ్యవస్థలు ప్రధాని మోదీ ఆస్తి కాదు...

## ప్రతి భారతీయుడివి



- రాజ్యాంగ సంస్థలను హస్తగతం చేసుకోవడానికి కేంద్రంలోని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపణ
- రాజ్యాంగాన్ని రక్షించాలనుకునే వారికి... నాశనం చేయాలనుకునే వారికి మధ్య జరుగుతున్న పోరే ఎన్నికలు అని వ్యాఖ్య
- రాజ్యాంగాన్ని మార్చే అవకాశం కాంగ్రెస్ ఇవ్వదని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## బీజేపీతో టీడీపీ పొత్తు.. మోదీకి జగన్ తొత్తు



- రాష్ట్ర ప్రజలను జగన్ మోసం చేశారన్న షర్మిల
- నాసిరకం మద్యంతో ప్రజల జీవితాలను నాశనం చేశారని మండిపాటు
- ప్రత్యేక హెూదాను సాధించలేక పోయారని విమర్శ

సీకే న్యూస్ హైదరాబాద్ : ఎన్నికల ముందు ఎన్నో హామీలను ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ ఆ తర్వాత ప్రజలను మోసం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. నాసిరకం మద్యం అమ్ముతూ ప్రజల జీవితాలను నాశనం చేశారని విమర్శించారు. ప్రత్యేక హెూదాను సాధిస్తామని చెప్పి రాష్ట్ర ప్రజలను

వివరాలు 2లో..

## రాయి దాడి ఘటనకు బాధ్యత వహించాల్సిన అధికారులకే విచారణ బాధ్యత అప్పగించడమా?

- సీఎం జగన్ పై రాయి దాడి
- సీఎం జగన్ కు అత్యున్నత భద్రత ఉంటుందన్న పవన్
- కరెంటు ఎలా పోతుందని ప్రశ్న
- బాధ్యులైన అధికారులను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్
- నిజాయతీపరులైన అధికారులకు విచారణ బాధ్యతలు అప్పగించాలని స్పష్టీకరణ

వివరాలు 2లో..



### ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం... రైతులు తక్కువ ధరకు అమ్ముకోవద్దు



- ధాన్యం కొనుగోలు కేంద్రాలను గత ప్రభుత్వం కంటే తాము ఎక్కువగా ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు నష్టపోతున్నారని విపక్షాలు ఆరోపణలను ఖండించిన మంత్రి
- వ్యవసాయం విషయంలో లాభనష్టాలను చూసుకోకుండా రైతులను ఆదుకోవడమే లక్ష్యమని వెల్లడి

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రతీ ధాన్యం గింజను తాము కొనుగోలు చేస్తామని... ఇది కాంగ్రెస్ హామీ అని, రైతులు ఎవరూ కూడా తక్కువ ధరకు అమ్ముకోవద్దని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు కేంద్రాలను గత ప్రభుత్వం కంటే తాము ఎక్కువగా

## పాలమూరు పేదింటి రైతుబిడ్డను...

# నేను ముఖ్యమంత్రి అయితే ఎందుకు ఓర్వలేకపోతున్నారు?

- మొదటి పేజి తరువాయి

మాదిగలకు తమ ప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. వర్గీకరణకు పార్టీని ఒప్పించి బిల్లు పెట్టించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. మంద కృష్ణ మాదిగను అన్యాయంగా అరెస్ట్ చేస్తే గళమెత్తింది తానే అన్నారు. మక్తల్ నియోజకవర్గంలో ముదిరాజ్ బిడ్డకు టిక్కెట్ ఇచ్చి మనం గెలిపించుకున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ముదిరాజ్ జనాభా పది శాతం ఉందని, కానీ వారికి కేసీఆర్ ఒక్క టిక్కెట్ ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణలో 14 లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ముదిరాజ్‌లకు మంత్రి పదవి ఇస్తామన్నారు. ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ సీకి మార్చాలంటే కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలన్నారు. బంగ్లా రాజకీయాలను కుర్మ, యాదవులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. యాదవ బిడ్డ అనిల్‌కు తాము రాజ్యసభ ఇచ్చి గౌరవించామన్నారు.

**బీఆర్ఎస్‌తో డీకే అరుణ కుమ్మక్కయ్యారని ఆరోపణ**

నారాయణపేట ప్రజలు ఎన్నో ఏళ్లుగా రైలు కూత కోసం ఎదురు చూస్తున్నారని, కానీ ఈ ప్రాంతం నుంచి గతంలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు ఎప్పుడూ రైలు కోసం కేసీఆర్‌ను అడగలేదని మండిపడ్డారు. ఇక్కడి బీజేపీ నేతలు కూడా ఇదే రైలు కోసం ప్రధాని మోదీని ఎప్పుడూ కలవలేదన్నారు. పాలమూరు - రంగారెడ్డికి ఒక్క పైసా అయినా డీకే అరుణ తెచ్చారా? అని ప్రశ్నించారు. డీకే అరుణ బీఆర్ఎస్‌తో కుమ్మక్కై రేవంత్ రెడ్డిని ఎలాగైనా ఓడించాలని కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. రూ.600 ఉన్న సిలిండర్‌ను మోదీ రూ.1200కు పెంచారని ఆరోపించారు. పదేళ్ల మోదీ పాలనలో పాలమూరు ఎండిపోయిందన్నారు.

**మంత్రులు రోజుకు 18 గంటలు కష్టపడుతున్నారు**

ఎన్ని కష్టాలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జెండాలు మాత్రం వదలలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ దొరలకు, పెత్తందార్లకు టిక్కెట్ ఇవ్వలేదన్నారు. పేదలకు, బీసీ కులాల వారికి అధిక ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. ఇప్పటి వరకు 35 కోట్ల మంది ఆడపడుచులు ఉచిత బస్సుల్లో ప్రయాణించారన్నారు. వంద రోజుల్లో ఎన్నో హామీలు నెరవేర్చామని పేర్కొన్నారు. 30వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మన మంత్రులు రోజుకు 18 గంటలు పని చేస్తూ కష్టపడుతున్నారన్నారు. కేసీఆర్ వందేళ్ల నాశనం చేస్తే తాము రాత్రింబవళ్లు కష్టపడి సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతలు బీఆర్ఎస్‌కు ఓటేశారని, ఇప్పుడు బీజేపీకి బీఆర్ఎస్ నేతలు వేయాలనుకుంటున్నారని ఆరోపించారు. రెండు పార్టీలు చీకటి ఒప్పందం పెట్టుకున్నాయన్నారు. చేవెళ్ల, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, జహీరాబాద్, భువనగిరి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ డమ్మీ కార్యకర్తలను పెట్టి బీజేపీకి సహకరిస్తున్నారన్నారు. తన కూతురు కవితను జైలు నుంచి విడిపించేందుకు కేసీఆర్ తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ వద్ద తాకట్టు పెట్టారని విమర్శించారు. మోదీ వద్ద బీఆర్ఎస్‌ను ఎందుకు తాకట్టు పెట్టారో ఆ పార్టీ కార్యకర్తలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఐదు నియోజకవర్గాల్లో బీజేపీకి ఓటు వేయాలని కేసీఆర్ చెబుతున్నారన్నారు.

**నాపై కోపం ఉంటే నాతో కొట్లాడండి...**

'నాపై కోపం ఉంటే నాతో కొట్లాడండి... మీరు మొగోళ్లయితే మా పార్టీ కార్యకర్తలతో కొట్లాడండి' అని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు సవాల్ చేశారు. ఎన్నికల కోడ్ వచ్చినందువల్ల తాను రైతు రుణమాఫీ చేయలేకపోయానని... అగస్ట్ లోగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఇస్తామని హామీ ఇచ్చారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తామన్నారు. వచ్చేసారి పండించే వడ్లకు బోనస్ కూడా ఇస్తామన్నారు. తెలంగాణ రైతాంగం అధైర్యపడవద్దని విజ్ఞప్తి చేశారు. మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలో కష్టపడ్డ వారికి టిక్కెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఎవరి శ్రమా ఊరికే పోదన్నారు. అందరి త్యాగాన్ని గుర్తు పెట్టుకుంటామని పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీలను నియమించి పేద ప్రజలను ఆదుకుంటామని తెలిపారు. ఇవన్నీ చేయాలంటే పాలమూరు, నాగర్ కర్నూలులో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలని పిలుపునిచ్చారు.

# యూపీలోని కుటుంబ స్థానాన్ని వదిలి కేరళలో కొత్త స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నారు

ఉత్తర ప్రదేశ్‌లో ని తమ కుటుంబ లోక్ సభ నియోజకవర్గాన్ని వదిలి కేరళలో కొత్త స్థావరాన్ని ఏర్పరుచుకున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. సోమవారం ఆయన పలక్కాడ్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ... 'కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ పెద్ద నాయకుడు ఉత్తర ప్రదేశ్‌లో తన కుటుంబం ప్రాతినిధ్యం వహించిన సీటును వదిలేశాడు. కేరళలో కొత్త స్థావరాన్ని ఏర్పరుచుకున్నాడు' అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ 2019 వరకు పలుమార్లు అమేథీ నుంచి గెలుపొందారు. 2019లో బీజేపీ నుంచి పోటీ చేసిన స్మృతి ఇరానీ ఆయనను ఓడించి రికార్డ్ సృష్టించారు. 2019లో అమేథితో పాటు వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ ఈసారీ అక్కడి నుంచి బరిలోకి దిగుతున్నారు. ఈ నేపథ్యంలో మోదీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు.

కేరళలో నిషేధించబడిన పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా రాజకీయ విభాగమైన సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా సహాయాన్ని కాంగ్రెస్ తీసుకుంటోందని మోదీ ఆరోపించారు. ఎన్నికల్లో గెలవడానికి దేశవ్యతిరేక చర్యలకు పాల్పడిన సంస్థ రాజకీయ విభాగ సంస్థతో కాంగ్రెస్ బ్యాక్ డోర్ ఒప్పందం కుదుర్చుకుందని మండిపడ్డారు.

కేరళలో సామాన్య ప్రజలను కష్టాలకు గురి చేసిన కరువన్నూర్ కోఆపరేటివ్ బ్యాంకు కుంభకోణంపై రాహుల్ గాంధీ పెదవి విప్పడం లేదని విమర్శించారు. ఈ సహకార బ్యాంకు కుంభకోణంలో ప్రజల సొమ్మును ఎలా దోచుకున్నారో కాంగ్రెస్ నేతలు ప్రజలకు చెప్పే ప్రయత్నం చేశారా? అని నిలదీశారు. కానీ ఓట్లు మాత్రం అడుగుతారా? అని మండిపడ్డారు. ప్రజల సమస్యలపై ఒక్క మాట మాట్లాడటం లేదన్నారు.

**కేరళ ముఖ్యమంత్రిపై విమర్శలు**

గత మూడేళ్లుగా కేరళ ముఖ్యమంత్రి విజయన్ అబద్ధాలే మాట్లాడుతున్నారన్నారు. సహకార బ్యాంకు కుంభకోణంపై ప్రజల ముందు నిజాలు ఉంచడం లేదన్నారు. కానీ ఈడీ మాత్రం ఈ కేసుకు సంబంధించి రూ.90 కోట్లను అటాచ్ చేసిందన్నారు. కేరళ ప్రజల డబ్బులు ఎక్కడకూ పోవని... ఇది మోదీ గ్యారెంటీ అన్నారు. గత కొన్నేళ్లుగా బ్యాంకులను మోసం చేసిన వారి నుంచి రూ.17వేల కోట్లు వెనక్కి తెచ్చామన్నారు.

కేరళలో తాగునీటి సమస్య ఉందని... రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. అదే సమయంలో ఎన్డీయే ప్రభుత్వం మాత్రం నారాయణగురు ఐడియాలజీ ప్రకారం ముందుకు సాగుతోందన్నారు. ప్రజలు... పేదల సంక్షేమం కోసం పని చేస్తున్నామన్నారు.

# మీడియాతో మాటలేంటి?

- మొదటి పేజి తరువాయి

గురించి కూడా విచారించాం. అలాగే మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శరత్ చంద్రారెడ్డి, విజయ్ నాయర్ సహా నిందితులతో జరిగిన సమావేశాల గురించి ప్రశ్నించాం. కానీ, నగదు బదిలీల గురించి కవిత సరైన సమాధానాలు ఇవ్వలేదు. ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించేలా సమాధానాలు చెప్పారు. కవిత ప్రముఖ రాజకీయ నాయకురాలు. సమాజాన్ని ప్రభావితం చ్టేస మహిళ. ఆమె బయటికి వెళితే సాక్షులను బెదిరించే అవకాశం ఉంది. ఢిల్లీ మద్యం కేసు కీలక దశలో ఉంది. ఇప్పుడు కవిత బయటికి వెళితే కేసుపై ప్రభావం పడుతుంది. మరికొంత మందిని విచారించాల్సి ఉంది. మరిన్ని కీలక ఆధారాలను, డిజిటల్ పరికరాలను పరిశీలించాల్సి ఉంది. అందుకే కవితకు 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించండి" అని న్యాయస్థానాన్ని పంకజ్‌కుమార్ కోరారు. ఇదిలా ఉండగా. ఈడీ కేసుకు సంబంధించి కవిత దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టులో మంగళవారం విచారణ జరగనుంది. మరోవైపు సీబీఐ అరెస్టుకు సంబంధించి కవిత మరో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై 20వ తేదీలోపు కౌంటర్ దాఖలు చేయాలంటూ సీబీఐకి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై ఈ నెల 22న విచారణ చేపడతామని పేర్కొంది.

**అనారోగ్య సమస్యలున్నాయి.. బెయిలివ్వండి: కవిత**

సీబీఐ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ సోమవారం రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించిన కవిత.. అందుకు తన అనారోగ్య సమస్యలను ప్రస్తావించారు. ఇందుకు సంబంధించిన మెడికల్ రిపోర్టులను జత చేశారు. ఈ కేసులో సహ నిందితులకు బెయిల్ ఇచ్చారని, అలాగే తనకూ బెయిల్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కవిత తరఫు న్యాయవాది మోహిత్‌రావు 664 పేజీలతో కూడిన బెయిల్ పిటిషన్ వేశారు.

పిటిషన్‌లో కవిత పేర్కొన్న కొన్ని కీలక అంశాలు..

20 ఏళ్ల క్రితం చేతి మణికట్టు వద్ద ఎముక విరిగింది. అది ప్రస్తుతం నన్నెంతో బాధిస్తోంది.

2013లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నారు.

2020లో గర్భసంచి సంబంధిత వ్యాధితో బాధపడ్డాను.

2023లో అల్సర్ మొదలైంది. ఆ సమస్య నన్నెంతో బాధిస్తోంది.

బీపీతో బాధ పడుతున్నాను. మార్చి 16న ఈడీ కస్టడీలో ఉన్నప్పుడు రాత్రి 12.15 గంటలకు బీపీ చెక్ చేయగా.. 186/103గా నమోదైంది. దీంతో అదేరోజు రాత్రి 3:35 గంటలకువైద్యులు చికిత్స అందించారు.

బీఆర్ఎస్ పార్టీ తరఫున నేను స్టార్ క్యాంపెయినర్‌ను. అందుకే లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ కు ఒకరోజు ముందు ఈడీ అరెస్టు చేసింది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించడానికి 10 రోజుల ముందు సీబీఐ అరెస్టు చేసింది.

చార్జిషీట్‌లో నా పేరు లేదు. మొదట నన్ను సాక్షిగా మాత్రమే విచారించారు. ఆ తర్వాత రాజకీయ కోణంలోనే నన్ను అరెస్టు చేశారు. ఈ కేసు గురించి నాకు ఏమీ తెలియదు. ఈడీ, సీబీఐ ఒకే ప్రశ్నలు మళ్లీ మళ్లీ అడుగుతున్నాయి. నేనేమీ చెప్పడం లేదని ఈడీ, సీబీఐ చెబుతున్నాయి. ఆ సాకుతో ఎన్నికలు ముగ్గిస వరకూ నన్ను జైల్లోనే ఉంచాలని చూస్తున్నారు. నాకేమీ తెలియదు కాబట్టే ఎన్నిసార్లు అడిగినా నేనేమీ చెప్పడం లేదు. కేసు విచారణలో ఉన్నందున ట్రయల్ ప్రారంభం కావడానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉంది. అందుకే బెయిల్ ఇవ్వండి.

## రాయి దాడి ఘటనకు బాధ్యత వహించాల్సిన అధికారులకే విచారణ బాధ్యత అప్పగించడమా?

:సీఎం జగన్ రెడ్డిపై రాయి దాడి ఘటన ఇంటెలిజెన్స్ డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్, విజయవాడ పోలీస్ కమిషన్, సీఎం భద్రతాధికారుల వైఫల్యమేనని జనసేనాని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అయితే ఈ ఘటనకు బాధ్యత వహించాల్సిన అధికారులకే, ఈ ఘటనపై విచారణ జరిపే బాధ్యతలు అప్పగించడం ఏం సందేశం ఇస్తోంది? అని ప్రశ్నించారు. "గత కొన్నేళ్లుగా విజయవాడ, అమరావతి ప్రాంతాల్లో పట్టపగలు పరదాలు ఉపయోగిస్తున్నారు. సీఎం జగన్ కు భద్రత అంటూ పచ్చని చెట్లను కూడా వదలడంలేదు. సీఎం జగన్ వంటి వీవీఐపీ వ్యక్తికి 24ఐ7 భద్రత ఉంటుంది. మరలాంటప్పుడు సీఎం జగన్ సభలో కరెంటు పోవడం ఎలా సంభవించింది? ముఖ్యమంత్రి సెక్యూరిటీ అంత బలహీనంగా, అంత అసమర్థతతో ఉందా? ఏపీ ప్రజలకు దీని ద్వారా ఏం సందేశం ఇస్తున్నట్టు? ఇటీవల ప్రధాని మోదీ ఏపీకి వచ్చినప్పుడు ఆయన సభలో తీవ్రస్థాయిలో భద్రతా వైఫల్యాలు చోటుచేసుకున్నాయి. ఇప్పుడు సీఎంపైనే రాయి దాడి జరిగింది. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులను తక్షణమే బదిలీ చేయాలి. విచారణ బాధ్యతలను సమర్థులైన, నిజాయతీపరులైన అధికారులకు అప్పగించాలి. అప్పుడు గానీ... గులకరాయి విసిరిన చేయి ఎవరిదో, ఆ చేయి వెనుక ఉన్నది ఎవరో బయటపడుతుంది... సూత్రధారులు ఎవరో, పాత్రధారులు ఎవరో తేలుతుంది. ఆంధ్రప్రదేశ్ లో స్వేచ్ఛాయుత వాతావరణంలో, నికార్సయిన రీతిలో, సజావుగా, పారదర్శకంగా ఎన్నికలు జరగాలంటే... బలమైన సంస్థాగత యంత్రాంగాన్ని నెలకొల్పాలి. ముఖ్యంగా, పార్టీలకు, సంస్థలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ గట్టి భద్రత కల్పించాలి. జనసేన పార్టీ తరఫున ఈ విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టికి తీసుకెళుతున్నాను. తగిన చర్యలు తీసుకోవాలని వారిని కోరుతున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. అంతేకాదు, తన ట్వీట్ కు ఈసీ, ఏపీ సీఈవో, కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ రాజీవ్ కుమార్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర హోంమంత్రిత్వ శాఖలను తన ట్వీట్ కు ట్యాగ్ చేశారు.

## కేంద్రంలో మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో బీజేపీ అండగా వుంటాయి

ప్రజలకు, రైతులకు కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో బీజేపీ అండగా ఉంటాయని కేంద్రమంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం ఆయన నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నేతలను అడుగడుగునా సమస్యలపై ప్రశ్నించాలని సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటేయమని అడిగితే కనుక ఏం చేశారు? అని ప్రశ్నించాలని అన్నారు. రైతులకు కనుక ఎరువులు, విత్తనాలు అందకుంటే రాష్ట్ర బీజేపీ కార్యాలయానికి తెలియజేయాలన్నారు.కాంగ్రెస్ చేసిన మోసాలకు ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని ధైర్యం చెప్పారు. ఏ కష్టం వచ్చినా తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. కౌలు రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని మండిపడ్డారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి రైతులు కాంగ్రెస్ నేతల్ని నిలదీసి అడగాలన్నారు. కానీ ఎలాంటి అఘాయిత్యానికి పాల్పడవద్దని కోరారు.కేంద్రం ఇచ్చిన నిధుల నుంచి కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులు ఎవరైనా ఉంటే స్థానిక తహసీల్దారు కార్యాలయాల్లో వివరాలు అందించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడితే తమకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ 9904119119 మొబైల్ నెంబర్‌కి కాల్ చేయాలని సూచించారు.

## వివేకా హత్య కేసు ఏ1 నిందితుడితో అవినాశ్‌కు పరిచయం ఉంది

వివేకా హత్య కేసులో తాను న్యాయం కోసం ఐదేళ్లుగా ఎదురు చూస్తున్నానని ఆయన కుమార్తె సునీతా నర్రెడ్డి అన్నారు. ఈ కేసుకు సంబంధించి సీబీఐ చేయాల్సింది చాలా ఉందని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె వివేకా హత్య కేసుకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కేసులో సీబీఐపై ఒత్తిడి ఉందన్నారు. తాను ప్రదర్శించిన దృశ్యాలు చూస్తే వివేకాది గుండెపోటని ఎవరైనా అనుకుంటారా? అని ప్రశ్నించారు. హత్య జరిగిన రోజు రాత్రి, ఆ తరువాత రోజు ఉదయం కాల్ డేటాతో పాటు గూగుల్ టేకౌట్, ఐపీడీఆర్ డేటాను సునీత వెల్లడించారు. వివేకా హత్య కేసులో ఏ1 నిందితుడు ఎర్ర గంగిరెడ్డి, ఏ3 ఉమాశంకర్‌తో ఎంపీ అవినాశ్‌కు పరిచయం ఉందని సునీత తెలిపారు. అవినాశ్, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డితో మరో నిందితుడు సునీల్ యాదవ్ తమ్ముడు కిరణ్ యాదవ్ ఉన్న ఫొటోలను ఆమె ప్రదర్శించారు. ఉమాశంకర్‌రెడ్డికి అవినాశ్ నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ వివరాలు బయటపెట్టారు. ఎంవీ కృష్ణారెడ్డి వివేకాకు చాలా సన్నిహితుడని, శివశంకర్ రెడ్డి ఆయనకు మధ్య ఫోన్‌కాల్స్ ఉన్నాయని, కానీ అవినాశ్ మాత్రం వీళ్లెవరో తెలీదని చెబుతున్నారని అన్నారు. హత్యకు కొన్ని రోజుల ముందు ఓ సభలో వేదికపై అవినాశ్ ఏదో చెబుతున్నా పట్టించుకోకుండా వివేకా వెళ్లిపోతున్న దృశ్యాలను సునీత ప్రదర్శించారు. వివేకా ఇంటి సమీపంలో ఉమాశంకర్ రెడ్డి పరుగెడుతున్న దృశ్యాలు, హత్య జరిగిన తర్వాత మీడియాలో వచ్చిన వార్తల క్లిప్పింగులు, వైసీపీ నేత వ్యాఖ్యలను ఆమె పీపీటీలో పేర్కొన్నారు. ఐదేళ్ల క్రితం తనది ఒంటరి పోరాటమని, ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ప్రజల నుంచి మద్దతు లభిస్తోందని అన్నారు. ప్రజలకు నిజం తెలిసేందుకు వీటిని ప్రదర్శించినట్టు వివరించారు.

## బీజేపీతో టీడీపీ పొత్తు.. మోదీకి జగన్ తొత్తు

- మొదటి పేజి తరువాయి

మోసం చేశారని... రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రం వద్ద తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు. ఇంత మంది ఎంపీలను పెట్టుకుని హోదాను ఎందుకు సాధించలేకపోయారని ప్రశ్నించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం కార్వేటి నగరంలో ప్రసంగిస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి మద్యం వ్యాపారంలో బాగా సంపాదించారని షర్మిల విమర్శించారు. నాసిరకం మద్యం అమ్ముతూ వైసీపీ నేతలు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలు ఇచ్చే డబ్బులు తీసుకోవాలని... ఓటు మాత్రం కాంగ్రెస్ కు వేయాలని కోరారు. బీజేపీతో టీడీపీ పొత్తు పెట్టుకుంటే... మోదీకి జగన్ తొత్తుగా మారారని ఎద్దేవా చేశారు. వైసీపీ డ్రామాను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. రాష్ట్రం బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలనేది తన తండ్రి వైఎస్సార్ ఆకాంక్ష అని... ఆయన ఆకాంక్ష నెరవేరాలని చెప్పారు.

## ఆ వ్యవస్థలు ప్రధాని మోదీ ఆస్తి కాదు... ప్రతి భారతీయుడివి

రాజ్యాంగ వ్యవస్థలు ప్రధాని నరేంద్ర మోదీ వ్యక్తిగత ఆస్తి కాదని, ప్రతి ఒక్క భారతీయుడికి చెందినవని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. సోమవారం ఆయన వయ నాడ్ నియోజకవర్గంలోని వెల్లిముందాలో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశంలోని అన్ని రాజ్యాంగ సంస్థల ను హస్తగతం చేసుకోవడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాజ్యాంగాన్ని రక్షించాలనుకునే వారికి... రాజ్యాంగాన్ని నాశనం చేయాలనుకునే వారికి మధ్య జరుగుతున్న పోరే ఈ లోక్ సభ ఎన్నికలు అని వ్యాఖ్యానించారు. మనం మాట్లాడే భాష, వర్గం, మతం, రాష్ట్రం అనే అంశాలతో సంబంధం లేకుండా అందరి హక్కులను పరిరక్షించేదే రాజ్యాంగం అన్నారు. రాజ్యాంగం దృష్టిలో అందరూ ఒక్కటే అన్నారు. మన దేశంలో రాజ్యాంగ సంస్థలను ఒక్కటొక్కటిగా చేజిక్కించుకోవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం, సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను శాఖ.. ఇలా అన్నింటిని వశం చేసుకోవాలని చూస్తోందన్నారు. ఆరెస్సెస్ తన వ్యక్తులను ఈ వ్యవస్థల్లోకి జొప్పిస్తోందని ధ్వజమెత్తారు. ఈ రాజ్యాంగ సంస్థలు దేశానికి చెందినవని... ఏ ఒక్క సంస్థకు చెందినవి కావని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని కొంతమంది బీజేపీ ఎంపీలు అప్పుడప్పుడు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ రాజ్యాంగాన్ని మార్చేందుకు కాంగ్రెస్ ఎప్పటికీ వారికి అవకాశమివ్వదని స్పష్టం చేశారు. సమాజం, మతం, రాష్ట్రంతో సంబంధం లేకుండా ప్రతి భారతీయుడిని రక్షించడమే కాంగ్రెస్ కర్తవ్యమన్నారు. కాగా కేరళలోని 20 లోక్ సభ స్థానాలకు ఏప్రిల్ 26న ఒకే దఫాలో పోలింగ్ జరగనుంది.

## ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం... రైతులు తక్కువ ధరకు అమ్ముకోవద్దు

- మొదటి పేజి తరువాయి


ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణలో ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు నష్టపోతున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయని... కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. ధాన్యం కొనుగోలుతో పాటు రేషన్ సరఫరా కూడా సమర్థవంతంగా సాగుతోందన్నారు. వ్యవసాయం విషయంలో లాభనష్టాలను చూసుకోకుండా రైతులను ఆదుకోవడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. గత ఏడాది రాష్ట్రంలో 7,039 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇప్పుడు 7,149 ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 6,619 కేంద్రాలను ప్రారంభించినట్లు చెప్పారు. కొన్నిచోట్ల ట్రేడర్లు కనీస మద్దతు ధర కంటే ఎక్కువకు కొనుగోలు చేస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వెంటనే రవాణా చేసేలా తాము ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ధాన్యానికి సంబంధించిన డబ్బులు బ్యాంకుల ద్వారా సాధ్యమైనంత త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమి 272కు పైగా సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు.

# 20 వేల రూపాయల విలువ గల పశుగ్రాసం దగ్ధం.




సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్ . కల్లూరు మండల పరిధిలోని కిష్టయ్య బంజరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు వరి గడ్డి వామి అర్ధ రాత్రి 1 గంట సమయంలో ఆయన మాతృమూర్తి, మూత్ర విసర్జనకు బయటకు రాగ ఆ సమయంలో మంటలు చెలరేగు తుండటం చూసి ఆమె కేకలు వేస్తుండగా, ఇరు ప్రక్కల వారు, వచ్చినప్పటికీ కూడా ఫలితం లేకపాయే, వేణు వెంటనే అగ్ని మాపక సిబ్బంది సత్తుపల్లి కి ఆ సమయంలో చారవాణి ద్వారా వారికి విషయం తెలుపగా వారు సత్తుపల్లి నుండి సుమారుగా 2 గంటలకు కిష్టయ్య బంజరు చేరుకోగావారు మంటలను ఆర్పే క్రమంలో,అప్పటికే కాళి బూడిద అయినట్లుగా యజమాని పసుపులేటి శ్రీనివాసరావు తెలిపారు. వెంటనే కల్లూరు పోలీసులకు సమాచారం అందించగా ఏ ఎస్సై పుల్లారావు,వారి సిబ్బంది వచ్చి వివరాలు సేకరించినట్లుగా బాధితులు శ్రీనివాసరావు తెలిపారు.

# రఘునాథగుడెంలో రామాలయ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సండ్ర వెంకట వీరయ్య .



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.కల్లూరు మండలం రఘునాథగుడెంలో శ్రీ రామాలయ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో సండ్ర వెంకట వీరయ్య పాల్గొని ప్రత్యేక పూజల నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రతిష్ట మహెూత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి విచ్చేసిన సండ్ర వెంకట వీరయ్య కి ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలకగా పూజలు నిర్వహించిన అనంతరం వారిని శాలువాతో సత్కరించి శ్రీ సీతారామ చంద్రుల స్వామి వారిపటాన్ని బహుకరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వలిగొండ మండల కేంద్రంలో. అజామ్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో. ఓలి భాష పేరున చలివేంద్ర కేంద్రం ఏర్పాటు.

- ముఖ్య అతిథులు బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి పాల్గొని ప్రారంభించినారు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 15.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని అరూరు చౌరస్తా లో అజామ్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో.

వలి భాష పేరున చలివేంద్ర కేంద్రం ఏర్పాటు చేసినారు. ముఖ్యఅతిథులుగా బీసీ సంఘం వలిగొండ మండలం అధ్యక్షులు సాయిని యాదగిరి పాల్గొని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ. మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటుచేసిన అజాం కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు అజామ్ కుటుంబ సభ్యులు ప్రజలకు ఏర్పాటు చేయాలని మీడియాతో ద్వారా వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో యువకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ గా బుంగమట్ల మహేష్ నియామకం



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 15:యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల కేంద్రానికి చెందిన బుంగమట్ల మహేష్ ని భారతీయ యువమోర్చా భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ గా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ గారు నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తనకు సహకరించిన బీజేపీ మండల పార్టి అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ కి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎలె చంద్రశేఖర్ కి, బంధారపు లింగస్వామి కి,దంతురి సత్తయ్యకి,రాచకొండ కృష్ణకి బచ్చు శ్రీనివాస్ కి ఇతర రాష్ట్ర,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.అట్లాగే పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా తన వంతు గా కృషి చేస్తానని తెలపడం జరిగింది.

# ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తాం

- రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యం
- మల్లయిపల్లి, చింతకుంట, దొండాయపల్లి గ్రామాలలో పర్యటించిన మంత్రి
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ జూపల్లి కృష్ణారావు



సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: ఆర్థిక క్రమశిక్షణతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని, ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురవస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు .సోమవారం కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని ఉన్న పాన్ గల్ మండల పరిధిలోని మల్లయిపల్లి,చింతకుంట మరియు దొండాయపల్లి వివిధ గ్రామాలలో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించి గ్రామాల్లో ప్రజలు, మరియు మహిళ సంఘాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్దే ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్యారెంటీని ప్రతి ఇంటికి ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సదుపాయం, రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంపు అమలు చేసిందని తెలిపారు. ఇప్పటికే రూ. 500 కే వంట గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని కూడా ప్రారంభించామని మంత్రి మాట్లాడుతూ తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరయ్యాయని , లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపడతామని, అర్హులైన లబ్ధిదారులను స్వయంగా తానే ఎంపిక చేస్తానని స్పష్టం చేశారు. రూ. 2 లక్షల రుణమాఫీ, పంటల బీమా త్వరలో అమలు చేస్తామని, ఇప్పటికే 5 ఎకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న రైతులకు రైతు భరోసా పథకం ద్వారా పంట పెట్టుబడి సాయాన్ని అందజేశామని పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నీటిమూటలయ్యాయి తప్ప ఎవరికీ లబ్ధి చేరలేదన్నారు. ఇంటికి పెద్ద కుటుంబానికి వచ్చిన ఆస్తి కాపాడి తన పెద్దరికాన్ని నిలబెట్టుకుంటాడని, కానీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అలా వ్యవహరించకుండా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడని ఆయన మాట్లాడుతూ తెలిపారు అన్నారు. కాంగ్రెస్ పార్టీపై ఎంతో నమ్మకంతో అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు వేశారని, పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాన్ గల్ మండల,ఆయా గ్రామాల ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు మరియు మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 23 వరకు కవిత రిమాండ్ పొడిగింపు



చేగుంట ఏప్రిల్ 15 ( సి కె న్యూస్ )న్యూ ఢిల్లీ :ఏప్రిల్ 15 లిక్కర్ స్కాం విచారణలో భాగంగా కవితకు ఈనెల 23వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీని విధించింది రౌస్ ఎవెన్యూ కోర్టు. ఇవాళ్టితో ఆమె సీబీఐ కస్టడీ ముగిసింది.

దీంతో ఆమెను సోమవారం ఉదయం అధికారులు కోర్టులో హాజరుపరిచారు. ఆమెకు కస్టడీ పొడిగిస్తూ తీర్పునిచ్చింది. దీంతో ప్రస్తుతం కవితను తీహార్ జైలుకు తరలిస్తున్నారు.

ఈ సందర్భంగా ఈ కేసును మరింత విచారించాల్సి ఉందని అధికారుల తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ క్రమంలోనే కవితకు మరో 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించాలని కోరారు.

అయితే న్యాయస్థానం 9 రోజుల కస్టడీకి అనుమతి ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. కోర్టు ఆదేశాలతో కవిత మరోసారి తిహాడ్ జైలుకు వెళ్లనున్నారు.

మరోవైపు కవితను కలిసేం దుకు ఆదివారం రోజున ఆమె సోదరుడు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తన భర్త అనిల్ ఢిల్లీ వెళ్లారు.

ఆదివారం సాయంత్రం సమయంలో కవితను కలిసి ఆ ఇద్దరూ మాట్లాడారు...

# ప్రకాశం- నంద్యాల బార్డర్ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ



సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోకి నగదు, మద్యం, ప్రలోభపరిచే ఉచిత వస్తువులు మొదలగు వాటి అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా సోమవారం ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గిద్దలూరు పీఎస్ పరిధిలో దిగువమెట్ట వద్ద ఏర్పాటు చేసిన ప్రకాశం- నంద్యాల బార్డర్ చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. తనిఖీలు చేసిన వాహనాల రిజిస్టర్ ను చెక్ చేసి చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తనిఖీ చేయవలసిన విధివిధానాలపై పలు సూచనలు జారీ చేసారు.

ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 18 చెక్ పోస్టు ఏర్పాటు చేయడం జరిగిందని, చెక్ పోస్ట్ ల వద్ద సీసీ కెమెరా పర్యవేక్షణ ఉంటుందని, చెక్ పోస్ట్ లు, కంట్రోల్ రూమ్ మధ్య పటిష్ట కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, జిల్లాలోకి వచ్చే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి మద్యం, డబ్బు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ.50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, ఎవరైనా అత్యవసర వైద్యం, కళాశాలల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలు చూపించాలని, ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు.

ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ బాలసుందరం, ట్రైనీ డిఎస్పీ షేక్ షహబాజ్, గిద్దలూరు సీఐలు డి.ప్రసాద్, సోమయ్య మరియు సిబ్బంది ఉన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని ఏర్పాట్లు చెయ్యాలి.

- సమాచార పౌర సంబంధాల శాఖ, దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 15,సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహెూత్సవాన్ని వీక్షించడానికి భద్రాచలానికి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు. సోమవారం భద్రాచలంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహెూత్సవ వేడుకలు జరుగనున్న మిథిలా స్టేడియంలో ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత వైభవోపేతంగా ఎక్కడా లేని విధంగా సీతారాముల వారి కళ్యాణం జరిగేటువంటి పవిత్ర స్థలం మన భద్రాచలం పుణ్యక్షేత్రమని అన్నారు. ఈ క్షేత్రంలో కొన్ని దశాబ్దాల తరబడి సీతారాముల వారి కళ్యాణం ఆనవాయితీగా జరుగుతున్నదని తెలిపారు. కళ్యాణ మహెూత్సవాన్ని ప్రత్యేకంగా కానీ పరోక్షంగా వీక్షించిన భక్తులకు ఎంతో పుణ్యం వస్తుందని వేదాల్లో చెప్పడం జరిగిందని అన్నారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయిలో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మంచినీరు, చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు కళ్యాణ వేడుకలు వీక్షించేందుకు మొత్తం 24 సెక్టార్లు ఏర్పాటు తో పాటు ప్రతి సెక్టార్ లో ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ వేడుకలకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం %ప్త్రజూం:// ఎష్టుఎతీఖఎతీజ్ వఎజూశ్రీవ.్ వశ్రీఖఅస్త్రుఖఖ.ప్రశీజ.అఅ% లో అందుబాటులో ఉన్నాయని భక్తులు టికెట్లు కొనుగోలు చేసుకోవచ్చని అన్నారు. స్వామి వారి కళ్యాణ వేడుకలు వీక్షించి జన్మ జన్మల పుణ్యాన్ని పొందాలని భక్తులకు ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ ప్రతీక్ జైన్, దేవస్థానం ఈ ఓ రమాదేవి, ఏఈఓలు రవీందర్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కంఠమహేశ్వర స్వామి కళ్యాణనికి ప్రభుత్వ విప్ ని ఆహ్వానించిన దత్తాయిపల్లి దేవా గౌడ లు.



సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 15:యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో ఈ నెల 17 నుండి 21 వరకు జరిగే దేవా గౌడ కులస్థుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సురమాంబ సమేత కంఠమహేశ్వర స్వామి వారి కళ్యాణ మహెూత్సవానికి హాజరు కావాలని కోరుతూ ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ని యాదగిరి గుట్టలోని తన నివాసంలో కలిసి ఆహ్వానించరు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్,సర్వాయి పాపన్న మోకు దెబ్బ మండల అధ్యక్షులు మరియు దత్తాయపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు కొండం నాగరాజు గౌడ్,పెద్ద గౌడ్ కొండం నర్సింలు గౌడ్,గౌడ సంఘం ఉపాధ్యక్షు డు పాల జెమ్మయ్య గౌడ్,కోశాధికారి ఎరుకల స్వామి గౌడ్, బైరు వెంకటేష్ గౌడ్, కొండం వెంకటేష్ గౌడ్, కొం డం బాలయ్య గౌడ్, బైరు పవన్ గౌడ్ తదితరులున్నారు.

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ.

- ప్రారంభించిన డిపో మేనేజర్ యు రాజలక్ష్మి .



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.

సత్తుపల్లి బస్టాండ్ లో బస్టాండ్ అడ్డా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సత్తుపల్లి డిపో మేనేజర్ యువ రాజ్యలక్ష్మి సోమవారం ప్రారంభించారు. వేసవికాలంలో ప్రయాణికులు భానుడి భగభగల నుండి కాపాడుకునేందుకు బస్టాండ్ అడ్డా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం హర్షించదగిన విషయమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ప్రయాణికులకు వేసవిలో మంచినీటి ని అందించడమే కాకుండా దాతలు సహకారంతో ప్రతిరోజు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడానికి ముందుకు వచ్చిన ఆటో యూనియన్ నాయకులను ఆమె సందర్భంగా అభినందించారు. మంచి మనసుతో వేసవిలో ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్న దాతలకు ఆమె అభినందనలు తెలిపారు. మొదటి రోజు ఆర్కే ఫౌండేషన్ అధినేత పేద ప్రజలకు అండగా ఉండే వ్యక్తి ఇనపనూరి రాధాకృష్ణ. 400 మంది ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం పట్ల డిపో మేనేజర్ ప్రత్యేకంగా రాధాకృష్ణను అభినందించారు. మంచి మనసు కలిగిన రాధాకృష్ణ అభినందనీయుడ ని ఆమె సందర్భంగా అన్నారు. ప్రతిరోజు దాతల సహకారంతో బస్టాండ్ అడ్డాలో మజ్జిగను పంపిణీ చేస్తామని ఆటో యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ఫౌండేషన్ ఈనపనూరి రాధాకృష్ణ, ఆటో యూనియన్ అధ్యక్షులు అంబోజు శ్రీనివాసరావు, ఎస్కే గుమ్ షావలి, నందిపాటి రవి, కే సాంబ, పి సుధాకర్, ఆర్టీసీ టిఐ సుబ్బారావు, ఎస్కే పాషా, విలేజ్ బస్సు ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ, హెల్ప్ డెస్క్ సేవల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి వుండాలి




- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే

**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 15:**నామినేషన్ల స్వీకరణ, హెల్ప్ డెస్క్ సేవల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి వుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే సూచించారు.సోమవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నామినేషన్లు, ఎన్ కోర్, హెల్ప్ డెస్క్ టీముల అధికారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది.శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టరు ఈ సందర్భంగా మాట్లాడుతూ...భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నామినేషన్స్ ప్రక్రియలో పరిశీలన, తిరస్కరణ ముఖ్యమైన అంశాలైనందున సరైన అవగాహన పొందాలని,పోటీ చేసే వ్యక్తి భారతదేశ పౌరుడు అయి వుండాలని,నామినేషన్ల స్క్రూటినీ తేదీ వరకు 25 సంవత్సరాల వయస్సు నిండి వుండాలని, ఎలాంటి నేరచరిత్ర ఉండకూడదని, దివాళా తీయడం,గత ఎన్నికలో పోటీ చేసి ఎన్నికల ఖర్చును సమర్పించని వారు అనర్హులని అన్నారు. నామినేషన్స్ ప్రక్రియ 6 పార్టులుగా ఉంటుందని,మొదటి పార్టులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ,స్థానిక పార్లమెంట్ నియోజకవర్గ ఓటరు అయిన ఒక్క ప్రపోజర్ సంబంధించినదని,రెండవ పార్టులో ఇండిపెండెంట్, రిజిష్టర్డ్ పార్టీ సంబంధించి పది మంది ప్రపోజర్స్ సంబంధించినదని, మూడవ పార్టు గుర్తులు కేటాయింపు వివరాలకు సంబంధించినదని,నాలుగవ పార్టు నామినేషన్ తేదీ,సమయం వివరాలకు సంబంధించినదని,ఐదవ పార్టు రిటర్నింగ్ అధికారి చేత ఆమోదం, తిరస్కరణ సంబంధించినదని, ఆరవ పార్టు రశీదు సంబంధించినదని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ఎన్ కోర్ ద్వారా ఆన్లైన్ నమోదు చేయాలని, నామినేషన్ల ప్రారంభం నుండి ప్రతి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. హెల్ప్ డెస్క్ ద్వారా అభ్యర్థులకు నామినేషన్లు, డిపాజిట్లు,ప్రపోజర్స్,గుర్తుల కేటాయింపు, ఫామ్ -26 సంబంధించిన విషయాలు, నోటరీ విషయాలపై సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. హెల్ప్ డెస్క్ లో 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఓటరు జాబితాలతో ఉండాలని,అభ్యర్థుల ప్రమాణంపై,చెక్ లిస్ట్ ప్రకారం నామినేషన్ల ప్రక్రియపై పూర్తి అవగాహన పొందాలని సూచిస్తూ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ వేసే వారు జనరల్ కేటగిరీలో 25 వేలు, ఎస్.సి., ఎస్.టి. కేటగిరీలో 12 వేల 500 డిపాజిట్ చెల్లించవలసి ఉంటుందని తెలిపారు.జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ కె.నర్సిరెడ్డి, ఆర్.హరినాధరెడ్డి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, భువనగిరి ఆర్.డి.ఓ. అమరేందర్, తహశీలుదార్లు, డిప్యూటీ తహశీలుదార్లు పాల్గొన్నారు.




## పరీక్షలకు సంబంధించి వసతి గృహాల విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి

- జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే




**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 15:**పరీక్షలకు సంబంధించి వసతి గృహాల విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే సంక్షేమ అధికారులకు సూచించారు.సోమవారం నాడు కాన్పరెన్స్ హాలులో సంక్షేమ,గురుకుల వసతి గృహాల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని,మంచి భోజన వసతి ఏర్పాట్లు చేయాలని,అదనపు తరగతుల బోధన ఉండాలని, పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని,వేసవి దృష్ట్యా ఎండమేడిమి తట్టుకునేలా విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఏ చిన్న సమస్య కూడా రాకుండా ప్రిన్సిపల్స్,వార్డెన్స్ పరిశీలించేలా సంక్షేమ శాఖల జిల్లా అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి సూక్ష్మస్థాయి పరిశీలన చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, వివిధ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మెట్ల మార్గాన కొండ కిందికి నడిచి సమస్యలు పరిశీలించిన ఈవో భాస్కరరావు



**సి కే న్యూస్ (సంపత్ ) ఏప్రిల్ 15 :**యాదగిరిగుట్ట కార్యనిర్వహణాధికారి భాస్కర్ రావ్ సోమవారం శ్రీ స్వామివారి మెట్ల మార్గం గుండా స్వయంగా కాలినడకన కొండ క్రిందికి చేరి సమస్యలు స్వయంగా పరిశీలించారు.మార్గ మధ్యలో భక్తుల సౌకర్యార్థము అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.ప్రతిరోజు మెట్ల మార్గంలో శుభ్రంగా ఉండు విధముగా చర్యలు గైకొనవలసినదిగా శానిటేషన్ విభాగం వారిని ఆదేశించారు.

## యాదగిరిగుట్టలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ .........

- పూరీలు వేసి ప్రచారం నిర్వహించిన బీర్ల ఐలయ్య.....
- చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థన.....



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 15** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రచార నిర్వహించారు.ఈ ప్రచారంలో భాగంగా ఓ హెూటల్లో పూరీలు వేస్తూ వినూత్నంగా ప్రచారం చేశారు. ప్రతి ఒక్కరూ చేయి గుర్తుకు ఓటు వేయాలని ఓటును అభ్యర్థించారు..ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## సిపిఎం అభ్యర్థి ఎండి జహాంగీర్ ని గెలిపించాలని ప్రచారం నిర్వహించిన...

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 15:**పేదల కోసం పనిచేసే ఎంపీగా పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి ఎండి జహాంగీర్ ని గెలిపించాలని ఆలేరు మార్కెట్ యార్డ్ ముందు ఇటుక బట్టి ట్రాక్టర్ల కార్మికులకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ సోమవారం ప్రచారం చేస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేదల కోసం పనిచేసే భువనగిరి పార్లమెంటు అభ్యర్థి గా జహాంగీర్ ను గత 35 సంవత్సరాల నుండి పేద ప్రజల కోసం పనిచేస్తున్న జహాంగీర్ ప్రశ్నించే గొంతుకగా పార్లమెంటుకు పంపించాలని కార్మికులను ఈ సందర్భంగా ప్రచారంలో కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుగులోతు రమేష్ కేతవత్ దేవుల లక్ష్మి స్వప్న మాలతో విజయ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## గూడూరు అభివృద్ధికి కృషి చేస్తా తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వరప్రసాదరావు



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (15-04-2024)**సంక్షేమం అభివృద్ధి బిజెపి మేనిఫెస్టో లక్ష్యం

-దేశం అభివృద్ధి చెందాలంటే నరేంద్ర మోడీ ప్రధాని కావాలి

-డబుల్ ఇంజన్ ప్రభుత్వం వస్తే దేశ అభివృద్ధి సాధ్యం

-ఎన్డీఏ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

పేద ప్రజల సంక్షేమం -అభివృద్ధే బిజెపి ప్రభుత్వ మేనిఫెస్టో లక్ష్యమని

ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల మేనిఫెస్టోను ప్రకటించారని

తిరుపతి బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావు పేర్కొన్నారు. సోమవారం ఎంపీ అభ్యర్థి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రసాదరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ రూపొందించిన అభివృద్ధి పథకాలతో పాటు సంక్షేమ పథకాలు ప్రపంచ దేశాలు అనుసరించే విధంగా ఉన్నాయన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే తిరిగి ఐదు సంవత్సరాలు ఉచితంగా రేషన్ పంపిణీ, ఐదు లక్షల రూపాయలు ఉచిత వైద్యం, యువతకు లక్షల ఉద్యోగ అవకాశ కల్పన, రైతులకు కనీస మద్దతు ధర అందించేందుకు మేనిఫెస్టో రూపొందించారు. పేదలు, మహిళలు, రైతులు, యువత అభివృద్ధి చెందితే దేశ అభివృద్ధి చెందుతుంది అనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలన సాగిస్తున్నారన్నారు. దేశంలో జరిగే పోటీ పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు లీక్ కాకుండా ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చారని, వృద్ధులకు

ఇంటికే రేషన్ పంపిణీ చేస్తారని మేనిఫెస్టోలో ప్రకటించారని ఎంపీ అభ్యర్థి తెలిపారు. దేశంలో 75 శాతం మంది ప్రయోజనమే లక్ష్యంగా పీఎం కిసాన్ నిధి కింద 6000 లు అందిస్తున్నారన్నారు.

భారతదేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత సంక్షేమంగా అభివృద్ధి పథంగా మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే అత్యున్నత దేశంగా నేడు కీర్తిభవిస్తుందని భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు పేర్కొన్నారు. భారతదేశంలో సరికొత్త అధ్యయనానికి నాంది పలుకుతూ మోడీ సంచలనాత్మక నిర్ణయాలు తీసుకొని భారత దేశ గౌరవాన్ని ఆర్థిక స్థితిని ఎంతో ఉన్నతంగా తీసుకువెళ్లారని ఆయన అన్నారు. దేశ భద్రత పైన ఉగ్రవాదాన్ని నిరోధించేందుకు బిజెపి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు ఉండకూడదని 370 ఆర్టికల్ రద్దు చేశారని పదేళ్ల కాలంలో దేశానికి విదేశాలలో ఎంతో మంచి పేరు వచ్చిందని ఆర్థిక స్థితి 11 వ స్థానం నుండి 5వ స్థానానికి ఎగబాకడం ఎంతో గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఎంతో క్రమశిక్షణతో కూడిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని నాకు ఎంపీ అవకాశం కల్పించిన బిజెపి పార్టీకి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తిరుపతి పార్లమెంటరీ నుంచి నన్ను గూడూరు నియోజకవర్గం నుంచి పాశం సునీల్ కుమార్ ను గెలిపించి గూడూరు నియోజకవర్గ తిరుపతి పార్లమెంటరీ ప్రాంత అభివృద్ధికి దోహదపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు అరికట్ల బాలకృష్ణ నాయుడు, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు జనసేన నాయకులు, పెటేటి చంద్రనిల్, మన్నెం శ్రీనివాసులు, యారం సుబ్బయ్య, వినేష్,నిరంజన్ రెడ్డి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థి జహాంగీర్ కు ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపించాలి..

- నారి ఐలయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 15.**నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతున్న సిపిఎం అభ్యర్థి ఎండి జహాంగీర్ను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ప్రజలను కోరారు

సోమవారం పొద్దుటూరు గ్రామంలో సిపిఎం ఎంపీ అభ్యర్థి జహాంగీర్ గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా నేటికీ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయని ఆ సమస్యల పరిష్కారం కోసం నికరంగా నిలబడి పోరాడుతున్న సిపిఎం ఎంపీ అభ్యర్థి జహాంగీర్ కు ఓటు వేసి ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా గెలిపించాలని కోరారు మూసి పరివాహక ప్రాంతంలో కాలుష్య సమస్యతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని మూసి జల కాలుష్యాన్ని అరికట్టాలని మూసి పరివాహక ప్రాంతంలో గోదావరి జలాలను అందించాలని సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఉందని ప్రజల కోసం పోరాడే వారికి అవకాశం ఇస్తే సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుందని ప్రజలు ఒక్కసారి ఆలోచించి పదవుల కోసం ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ అభ్యర్థుల్ని ఓడించి సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు దేశంలో బిజెపి రెండోసారి అధికారం వచ్చిన తర్వాత పేదలు మరింత పేదలుగా మారారని రైతులు కూలీలుగా మారారని వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటుపరం చేయడం కోసం బిజెపి చేస్తున్న ప్రయత్నాలను ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా ఎండగట్టాలని ప్రజల కోసం పోరాడే సిపిఎం ను ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,సిపిఎం మండల కమిటీ సభ్యులు ఏలే కృష్ణ, శాఖ కార్యదర్శి పలుసం లింగం, సీనియర్ నాయకులు పలుసం బాలయ్య,గొలనుకొండోజు స్వామి, పెద్దబోయిన కాంతయ్య,బత్తుల నరసింహ ,పెద్దబోయిన శివశంకర్ తదితరులు పాల్గొన్నారు



# జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మార్త వెంకటేష్



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 15** :రాజపేట మండల కేంద్రానికి చెందిన మార్త వెంకటేశం యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారిగా కొనసాగుతున్న ఆయనను అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.రాజపేట శ్రీ మణికంఠ రైస్ మిల్ మేనేజింగ్ పార్ట్నర్ గా, రాజాపేట కన్యకా పరమేశ్వరి బిన్నీ రైస్ మిల్ ఫౌండేషన్ పార్ట్నర్,శ్రీ కన్యకా పరమేశ్వరి పారాబైల్డ్ రైస్ మిల్ కోనూరు మేనేజింగ్ పార్ట్నర్ గా ఆయన కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్,రాజపేట మండల ఆర్యవైశ్యులు, ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం, యువజన విభాగం అధ్యక్షులు నంగునూరు రాజు, శ్రీ రామకృష్ణ మందిరం ఆలయ ట్రస్ట్ సభ్యులు అభివృద్ధి సేవా సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేసి మార్త వెంకటేశను అభినందించారు. సోషల్ మీడియా ద్వారా అన్ని పార్టీల నాయకులు పలువురు అభినందించారు.


# యూరో కిడ్స్ ప్లే ఏసి క్యాంపస్ ప్రారంభించిన ప్రముఖ వ్యాపారవేత్త లింగ నరసింహ రావు.






**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 15** :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని కిసాన్ నగర్ లో గల నూతనంగా స్థాపించిన యూరో కిడ్స్ ప్లే ఏసీ క్యాంపస్ ని సోమవారము రోజున ప్రముఖ వ్యాపారవేత్త లింగ నరసింహారావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు..అనంతరం వారు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో మొట్టమొదటిసారిగా ఏసీ క్యాంపస్ ను ప్రారంభించిన విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డిని అభినందించారు.విద్యార్థులకు మంచి నైపుణ్యం గల విద్యను అందించాలని భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు.అనంతరం విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ,యూరో కిడ్స్ ప్లే చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ..ఈ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన ప్లేవే మెథడ్ ద్వారా మరియు టెక్నాలజీ పరంగా ఆడియో మరియు వీడియో విజువల్ ద్వారా విద్యను అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పగిడాల పురంధర్ రెడ్డి, ఎంపల్ల బుచ్చిరెడ్డి, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, జైని రవీందర్ గుప్తా, కళ్లెం రఘుపతి రెడ్డి, పగిడాల రామ్ రెడ్డి, కొమ్మిడి కరుణాకర్ రెడ్డి,బంధుమిత్రులు , ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వ్యక్తి కి రెండు రోజులు జైలు శిక్ష.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 15,**
అతిగా మద్యం సేవించి, వాహన%శీ% నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి (ఫుల్ అడిషనల్ చార్జి స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ) బత్తుల రామారావు జైలు శిక్ష విస్తూ సోమవారం తీర్పు చెప్పారు. పాల్వంచ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ తన సిబ్బంది తో జగన్నాధపురం సెంటర్లో 22-03-2024 న వాహన తనిఖీ నిర్వహిస్తుండగా బూర్గంపాడు మండలం ఇరవెండికి చెందిన ఆరేం వెంకటేశ్వర్లు అతిగా మద్యం త్రాగి ట్రాక్టర్ డ్రైవ్ చేస్తూ వస్తుండగా,, ట్రాక్టర్ డ్రైవర్ ను ఆపి పరీక్షించగా మద్యం సేవించినట్లు రుజువుకాగా కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో అరేం వెంకటేశ్వర్లు తన నేరం అంగీకరించగా రెండు రోజులు కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. పాల్వంచ రూరల్ కోర్ట్ కానిస్టేబుల్ నరేందర్ సహకరించారు.

# ఆంధ్రప్రదేశ్ సిఎం పై జరిగిన దాడిని ఖండించిన గుండాల ఎంపీటీసీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 15,**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జనహృదయనేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద విజయవాడలో జరిగిన దాడిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎటపాక మండల గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. 2024 ఎన్నికల రణరంగంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోవడానికి చేతకాక ఇలాంటి దుర్మార్గపు చర్యలకు ప్రతిపక్ష కూటమి దారుణమైన దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరైనవి కావని ఆయన తెలిపారు. అంతేకాదు జగన్మోహన్ రెడ్డికి కొన్ని లక్షల తల్లుల ఆశీర్వాదం ఉంది కాబట్టి పెద్ద ప్రమాదం నుండి బయటపడ్డారు. దోషులు ఎవరైనా సరే పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఆయన తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్...



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 15:**సోమవారం నాడు జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ వలిగొండ మండలం ఈదులగూడెం, వలిగొండ లోని ఎ.ఎం.సి., ప్యాక్స్, ఎఫ్.పి.ఒ. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, సకాలంలో ధాన్యం మిల్లులకు తరలించి త్వరగా అన్లోడ్ అయ్యేలా చూడాలని, అవసరమున్నచోట హమలీల సంఖ్య పెంచి కొనుగోళ్లను వేగం చేయాలని ఆదేశించారు.అనంతరం అనాజీపురం లోని మల్లిఖార్జున రైస్ మిల్లులో కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం అన్లోడ్ పనులను పరిశీలించి ఎక్కువ మంది హమలీలతో త్వరగా ధాన్యం అన్ లోడ్ చేయించాలని,అదే విధంగా సిఎంఆర్ పనులలో వేగం పెంచాలని ఆదేశించారు.వారి వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, డి.ఎం. సివిల్ సప్లయ్ గోపీకృష్ణ ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** మండల కేంద్రంలో పీఎస్ గార్డెన్ లో పూర్వ విద్యార్థులు ఐనటువంటి బాలాజీ విజ్ఞాన మందిరం పాఠశాల 2010 2011 బ్యాచ్ పదవ తరగతి మిత్రులు పూర్వ విద్యార్థులు సమేళనం జరుపుకున్నారు.అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ
మధురమైనది స్నేహబంధం మరపురానిది స్నేహబంధం సృష్టిలో అన్నిటినీ మించి అందరిని అలరించే బంధం
మనుషులు వీడి దశాబ్దం గడిచింది మనసులు అప్పుడప్పుడు కలుసుకున్నా కానీ మనుషులు కలవాలని కలపాలని కోరిన వేదిక ఆత్మీయ సమ్మేళన వేదిక స్నేహితుల కొలువు
ఎన్నెన్నోజ్ఞాపకాలు ఎన్నెన్నో సంతోషాలు ఎన్నెన్నో సరదాలు చేసిన చిలిపి పనులు కలబడిన కలహాలు
వాదనలు, తగాదాలు స్నేహం లో షరా మాములే
కలసిన హృదయాలతో ఆత్మీయ కలయికలు కలకాలం మరచిపోని ఎన్నెన్నో తీపిగుర్తులు ఎదనిండా పరవాలని ఆప్యాయతలు పంచాలని అభిమానాలు చాటాలని ఏర్పరచుకున్న అభినివేశమే నేటి ఈ సమావేశం
ఈ దశాబ్దం లో ఎవరెవరి జీవితాలలో ఎన్నెన్నో మలుపులు ఎన్నెన్నో సంఘటనలు అవి సంతోషాలైన ఆనందాలైనా ఆపదలైనా విషాదలైనా అన్నీమరచి అన్ని విడచి ఆనందంతో అందరిని కలిసి మనసు విప్పి మాట్లాడుకొని సంపూర్ణంగా నింపుకొని ఎదనిండా సంతోషాలు నవ్వుతూ తుళ్ళుతూ కేరింతలతో కాలం గడపాలని ఎవ్వరు ఏ స్తితిలో ఉన్నా ఎవ్వరు ఏ గమ్యం చేరినా కలిమిలోనైనా లేమిలోనైనా కలకాలం కలిసుందామని ఒకరికొకరు చెప్పుకునే రోజు ఈ రోజు ఇదే ఇదే పూర్వ విద్యార్థులు సమ్మేళనం అని అన్నారు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేస్తూ గడిపారు ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన కారును ప్రారంభించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి



**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 15 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు, నీలాద్రి దేవస్థానం ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి నూతన కారును కొనుగోలు చేశారు. సోమవారం తల్లాడలోని శివాలయములో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కారును సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కారులో కొద్దిసేపు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ ఉన్నారు.

# ఖమ్మం పార్లమెంట్ గెలుపే మా లక్ష్యం ఆ దిశలోనే మా పయనం




గల్లా సత్యనారాయణ భాజపా జిల్లా అధ్యక్షులు

రూ**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 15 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం తల్లాడ మండలంలో పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దానికోసం అన్నారుగూడెంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో ఖమ్మం జిల్లా భాజాపా అధ్యక్షులు శ్రీ గల్లా సత్యనారాయణ గారు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి పాల్గొని మార్గదర్శనం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు సత్తుపల్లి నియోజకవర్గంలో అభ్యర్థి తాండవినోద రావు విస్తృత స్థాయి ప్రచారం ఉంటుందని ప్రధమంగా తల్లాడ మండలంలోని మల్లారం గ్రామంలో ప్రారంభించి అక్కడ నుండి బాలంపేట అన్నారుగూడెం బిల్లుపాడు వెంగన్నపేట గ్రామాల నుండి కల్లూరు మండలంలో ప్రవేశిస్తారని ఈ మండలంలో ఈ గ్రామాలలో కార్యకర్తలు అందరూ కూడా శ్రీ వినోద్ రావు పర్యటన విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు దేశం అభివృద్ధి దశలో పయనిస్తుందని ఈ పయనం ఇంకా కొనసాగాలంటే రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నరేంద్ర మోడీ సైనికుడైన శ్రీ తాండ్ర వినోద్ రావు ని గెలిపించి పార్లమెంటులో మన ఖమ్మం వానిని వినిపించాలని విజ్ఞప్తి చేశారు జిల్లాలో ప్రజలందరూ కూడా భాజపా వైపు మొగ్గు చూపు తున్నారని తెలిపారు భాజపాకు అందరూ అన్ని వర్గాల ప్రజలు మద్దతిస్తున్నారని అన్నారు గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని విజ్ఞప్తి చేశారు గత స్వాతంత్రానంతరం దేశంలో చేయలేనటువంటి సంక్షేమ పథకాలను ఈ పది సంవత్సరాలలో పేద ప్రజలే లక్ష్యంగా పేద ప్రజలకు దగ్గరవుతూ వారి అభివృద్ధి కాంక్షించినటువంటి ఘనుడు నరేంద్ర మోడీ అన్నారు మరలా మరొక్కసారి మోడీ రావాలని మీ మద్దతు మోడీకి తెలియచేయాలని విజ్ఞప్తి చేశారు దేశవ్యాప్తంగా నాలుగు వందలు గెలిసే సీట్లలో ఖమ్మం సీటు కూడా ఉండాలని తెలిపారు అందుకోసం రేపు జరిగే మా అభ్యర్థి పర్యటనను విజయవంతం చేయాలని అభ్యర్థిని దీవించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమ లో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ మండల ప్రధాన కార్యదర్శి గాద కృష్ణారావు యువమోర్చా అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్, వినీత్ రావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రామ దర్శనం కొరకు వచ్చే భక్తులకు ఆకలి తీర్చిన నృసింహ సేవా వాహిని..

కాలినడకన వచ్చే భక్తులకు మజ్జిగ, మంచినీరు పంపిణీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 15,**భద్రాచలం సీతారాముల కళ్యాణం కొరకు ప్రతి సంవత్సరం రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాదయాత్రగా వస్తుంటారు.అటువంటి భక్తులు ఎండలో ఇబ్బంది పడకుండా మార్గంలో అనేక చోట్ల కౌంటర్ లు ఏర్పాటు చేసి నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో మజ్జిగ మంచినీరు అందించడం జరిగినది. ఉదయం సుమారు ఐదువేల మందికి అల్పాహారం అందజేయడం జరిగినది. భక్తులు భద్రాచలం రామ దర్శనం తో పాటు కల్పవృక్ష నారసింహ స్వామివారిని దర్శించి తరిస్తున్నారని సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ సేవలో భాగంగా రామ భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మనవంతు సేవలందించాలనే ఉద్దేశ్యం తో గత తొమ్మిది సంవత్సరాలుగా రామ సేవ చేస్తున్నామని సీతారాముల కళ్యాణం వారం రోజుల ముందు నుండే రామ భక్తులకు ప్రతి నిత్యం కొన్ని వందల మందికి ఆహారం, మజ్జిగ మంచినీరు అందిస్తున్నామని అలానే ఈ సంవత్సరం కూడా ఇంత గొప్ప సేవ చేసుకునే అదృష్టం మాకు ఆ భద్రాద్రి రాముడు ప్రసాదించడం మా నృసింహ భక్త కుటుంబం చేసుకున్న పూర్వజన్మ సుకృతమని అన్నారు.ఈ కార్యక్రమం లో నృసింహ సేవా వాహిని సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు





**సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)** జిల్లాలో జరుగుతున్న వరుస బైక్ దొంగతనలపై ప్రకాశం జిల్లా పోలీసులు నిఘా పెంచారు ఇందులో భాగంగానే సోమవారం ఒంగోలు టూ టౌన్ పోలీసులకు అందిన సమాచారం మేరకు రైల్వే స్టేషన్ వద్ద ఇద్దరు ముద్దాయిలను అదుపులోనికి తీసుకుని వారి వద్ద ఉన్న హెూండా షెయిన్ మోటర్ సైకిల్ ను రికవరీ చేశారు ముద్దాయిలను విచారించగా ప్రకాశం జిల్లాకు చెందిన తొమ్మిది నెల్లూరు జిల్లా లో ఒకటి మొత్తం 10 మోటర్ సైకిల్ లు దొంగతనాలకు చేసినట్లుగా నిందితులు ఒప్పుకున్నట్లు అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్ రావు తెలిపారు.
ఒంగోలు డీఎస్పీ కిషోర్ బాబు ముద్దాయిల వివరాలు వెల్లడించారు.
%ూ%1:కుంభా గోపి తండ్రి సుందర రావు, 28 సం!!లు, ఎరుకుల కులం, %=/శీ% దైవాల రావూరు గ్రామం, కొరిసపాడు మండలం, %చీ/శీ% పురుషోత్తమ పట్నం, అద్దరోడ్డు సెంటర్, చిలకలూరిపేట పట్టణం, పల్నాడు జిల్లా.
%ూ%2:ఉయ్యాల రవి తండ్రి యోగయ్య, 40 సం!!లు, ఎరుకుల కులం, %=/శీ% వడ్డె పాలెం, %చీముతీ జ౯ా% క్వార్టర్స్, ఒంగోలు. %చీ/శీ% పురుషోత్తమ పట్నం, అద్దరోడ్డు సెంటర్, చిలకలూరిపేట పట్టణం, పల్నాడు జిల్లా.
వీరి వద్ద మొత్తం 10 మోటర్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు వాటి విలువ మొత్తం 5,50,000/- గా ఉన్నట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించిన అడిషనల్ ఎస్పీ శ్రీధర్ రావు ఒంగోలు డీఎస్పీ కిషోర్ బాబు, టూ టౌన్ సిఐ మరియు ఎస్ఐ వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినదించినారు.

# భద్రాచలం రెండవ వంతెన ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది.

● జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 15,భద్రాచలం వద్ద హై లెవల్ వంతెన ప్రారంభించు కోవడం చాలా సంతోష మని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. సోమవారం భద్రాచలం వద్ద 98.45 కోట్లతో గోదావరి పై నిర్మించిన రెండో వంతెనను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2.3 కిమి పొడవు కాగా ఇందులో 1.25 కిమి పొడవు వంతెన, మిగిలినది అప్రోచ్ రహదారి ఉన్నట్లు తెలిపారు. 7.5 మీటర్లు వెడల్పు తో ఈ వంతెన నిర్మాణం జరిగినట్లు తెలిపారు. మొత్తం 37 స్లాబుల తో వంతెన పూర్తి అయినట్లు తెలిపారు. శ్రీరామనవమికి భద్రాచలం విచ్చేయు భక్తులకు అదనపు వంతెన అందుబాటు లోకి రావడం చాలా సంతోషంగా ఉందని వంతెన పూర్తి తో రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు తెలిపారు. విజయవాడ నుండి జగదల్పూర్ వరకు ఉన్న రహదారిలో 166వ కిమి వద్ద ఈ వంతెన నిర్మాణం జరిగినట్లు తెలిపారు. 2014 సంవత్సరంలో ఈ వంతెన పనులు ప్రారంభం అయ్యాయని నేడు విజయవంతంగా పనులు ప్రారంభించు కున్నామని అన్నారు. ఈ నెల 17, 18 తేదీల్లో శ్రీరామ



నవని, మహా పట్టాభిషేకం మహోత్సవాల కు భద్రాచలం విచ్చేయు భక్తులకు ఒకటే వంతెన ఉండటం వల్ల ప్రయాణికులు, భక్తులల కు ట్రాఫిక్ ఇబ్బందులు నుండి విముక్తి లభించింద న్నారు. పెండింగ్ ఉన్న పనులను కూడా సత్వరమే చేపట్టి పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి రోహిత్ రాజ్, ఐటిడిఎ పిఓ ప్రతిక్ జైన్, జాతీయ రహదారుల శాఖ ఈఈ యుగంధర్, డిఈ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు దొంగలు అరెస్ట్ రిమాండ్ చేసి జైలుకు తరలింపు

సికే న్యూస్ అడ్డగూడూర్ ప్రతినిధి(రాజు)ఏప్రిల్ 15:అడ్డగూడూర్ మండల కేంద్రంలో గత నెల 17/03/2024న వరుస దొంగతనాలు జరిగిన సంఘటనలకు సంబంధించి రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన అడ్డగూడూర్ ఎస్సై డి నాగరాజు చాకచక్యంగా వ్యవహరించి విచారించగ అడ్డగూడూర్ లో జరిగిన దొంగతనాలే కాకుండ చాలా చోట్ల దొంగతనాలకు పాల్పడినట్లు తేలింది అని నిందితులు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం లోని మునగాలవీడు గ్రామానికి చెందిన దాసరి మురళి(మురళీకృష్ణ)తండ్రి నర్సయ్య వయసు 28సంవత్సరములు రాజుల కొత్తపెల్లి గ్రామానికి చెందిన అంగిడి జంపయ్య తండ్రి వెంకటయ్య వయసు 40సంవత్సరంలు అనే ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ కు నల్గొండ జైలుకు తరలించినట్లు వీరి వద్ద అయిదు వేళ రూపాయలు నగదు రెండు తులాల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై డి నాగరాజు తెలిపారు గుర్తుతెలియని వ్యక్తులు అనుమానితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు

## యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న - ఎస్టీ ట్రైబ్స్ యూనియన్

### రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ నాయక్




సీ కే న్యూస్ :యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఎస్టీ ట్రైబ్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ నాయక్ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. అమ్మ వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అంతరం స్వామివారి సన్నిధిలోని వేద పండితులు అర్చకుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వి.గణేష్ , వెంకట్ , రమేష్ , శంకర్ , రామ కోటేశ్వరరావు , విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులుకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి.



జిల్లా కలెక్టర్ ప్రియాంక అల.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 15,

భద్రాచల సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం, మహా పట్టాభిషేక మహోత్సవాలు వీక్షణకు భద్రాచలం విచ్చేయు భక్తులుకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల అన్నారు.

సోమవారం శ్రీరామనవమి, మహా పట్టాభిషేక మహోత్సవాలు నిర్వహణ పై భద్రాచలం ఆర్డిఓ కార్యాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖ మరియు దేవస్థానం కమిషనర్ హనుమంతరావు, ఎస్పి రోహిత్ రాజ్ లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వామి కళ్యాణం వైభవపేతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు వస్తారని అందుకు తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 17వ తేదీన స్వామి వారి కళ్యాణం ఉదయం 10:30 నుండి 12 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని, అలాగే 18 వ తేదీన జరిగే మహా పట్టాభిషేకం 10.30 గంటల నుండి 12.30 వరకు జరుగుతుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం స్వామి వారి కళ్యాణం టికెట్లు దేవస్థానం సిఆర్ఓ కార్యాలయం, భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో అందుబాటులో ఉంచామని, అలాగే ఆన్లైన్లో కొనుగోలు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. స్వామి వారి తలంబ్రాలు, ప్రసాదాలు పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు, అత్యవసర చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలకు ప్రత్యేకంగా బెడ్లు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఉభయ దాతల టికెట్ 7,500 నుండి 100 రూపాయల వరకు భక్తులకు అందుబాటు లో ఉంచినట్లు తెలిపారు. కళ్యాణం తిలకించడానికి మండపాన్ని 24 సెక్టార్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ప్రతి సెక్టార్ కు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. భక్తులకు మంచినీరు, మజ్జిగ అందించడానికి సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. చలువ పందిళ్ళ దగ్గర ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడానికి నిరంతరం పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళ లో సురక్షిత మంచినీరు, వాహనాలు పార్కింగ్, మరుగుదొడ్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అలాగే భద్రాచలం వచ్చే భక్తులకు సమాచారాన్ని అందించేందుకు 25 ప్రాంతాల్లో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాచార కేంద్రాల్లో దేవాలయ సమాచారం, బస్సులు, రైల్వే, హెూటల్స్ సమాచారం పొందు పరిచామని ఈ సమాచార కరపత్రాలు భక్తులకు చాలా ఉపయోగ కరమని అన్నారు. గర్భిణీలకు ప్రత్యేక సౌకర్యం కల్పిస్తున్నా మని, భక్తులు గోదావరి స్నానానికి వెళ్ళినప్పుడు ఎక్కువ లోతుకి వెళ్లకుండా ప్రమాద సూచికలు ఏర్పాటు తో పాటు భారీ కేడింగ్ ఏర్పాటు చేసి గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామన్నారు. అస్వస్థతకు గురి అయితే అత్యవసర వైద్య సేవలు అందించడానికి 10 అత్యవసర కేంద్రాలతో పాటు 05 అంబులెన్స్ లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. స్వామివారి తలంబ్రాలు పంపిణీకి 60 కౌంటర్లు ప్రసాదాలకు కౌంటర్లు 19 ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే టి ఎస్ ఆర్ టి సి ద్వారా అదనపు బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే భక్తుల కొరకు మినీ బస్సులు బ్రిడ్జి పాయింట్ అలాగే బస్టాండ్ నుండి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు బసుల్లోను, కొరియర్ ద్వారా పంపించడం జరుగుతుందని అన్నారు. అలాగే పర్ణశాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గోదావరిలోకి వెళ్లకుండా భారీ కేడింగ్ చేసినట్లు తెలిపారు. ట్యాంకుల ద్వారా మంచినీరు సరఫరా చేస్తున్నామని అన్నారు. భక్తులు తిరిగి క్షేమంగా ఇంటికి చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అనంతరం స్వామి వారి కళ్యాణం, పట్టాభిషేక మహోత్సవాలపై సమాచార పౌర సంబంధాల శాఖ రూపొందించిన సమాచార దర్శిని కలర్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం మిథిలా స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లు పై భక్తుల స్పందన తెలుసుకున్నారు. నెల్లూరు నుండి వచ్చిన భక్తులతో కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ ముకా ముఖీ నిర్వహించారు. తాము 17 సంవత్సరాలు నుండి ప్రతి సంవత్సరం కళ్యాణ మహోత్సవానికి వస్తున్నామని ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, ఏఎస్పి పరి తోజ్ పంకజ్, దేవస్థానం ఈ ఓ రమాదేవి, డిపిఆర్వో శీలం శ్రీనివాస్, ఆర్డీవో దామోదర్ రావు , ఏ ఈ ఓ శ్రవణ్ కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఎంపిగా సీపీఎం అభ్యర్థి యం.డి.జహంగీర్ ను గెలిపించండి

బీజేపీ,బీఆర్ స్,కాంగ్రెస్ మూడు ఒకటే పార్టీలు




సికే న్యూస్ అడ్డగూడూర్ ప్రతినిధి(రాజు )ఏప్రిల్15:అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా అనేక సంచనాల విషయాలు బయటికి రావడం జరుగుతుంది గత 10 సంవత్సరలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అప్రజా స్వామిక విధానాలను అవలంభిస్తు ఎలక్ట్రోరల్ బాండ్ ల రూపంలో వేళ కోట్ల రూపాయలను బీజేపీ,బీఆర్ స్,కాంగ్రెస్ పార్టీలు తెచ్చుకొని ప్రజా ధనాన్ని మొత్తం ఎన్నికల్లో ఖర్చుపెట్టాలని చూస్తున తరుణంలో సుప్రీంకోర్టు బాండ్ ల వివరాలను భయట పెట్టించింది కానీ దేశ వ్యాప్తంగా ఒకే ఒక్క సీపీఎం పార్టీ బండ్ ల ద్వారా పైసలు వసూలు చేయలేదు అలాంటి పార్టీలని ప్రజలు గెలిపించి పార్లమెంట్ కి పంపించాలని కోరారు. అదే విధంగా భువనగిరి పార్లమెంట్ మీద అనేక సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల ఏజెండానే తన ఏజెండగా పని చేస్తున్న జహంగీర్ ను పార్లమెంట్ కు పంపించే విధంగా అడ్డగుడూర్ మండల వ్యాప్తంగా మీ అమూల్యమైన ఓటు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వల్లంభట్ల శ్రీనివాసరావు చిత్తలూరి మల్లయ్య,స్వామి,శ్రీను,ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫా మెగా మార్ట్ ను ప్రారంభించిన శాసనసభ్యులు సుధీర్ రెడ్డి





సీకే న్యూస్ ప్రతినిధి (రాజ్ కుమార్), ఏప్రిల్ 15:మనసురాబాద్ వనస్థలిపురం పరిధిలో చిత్ర సీమ కాలనీలో ట్రెండ్స్ జూనియర్ పక్కన ఆల్ఫా మెగా మార్ట్ ను ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మనసురాబాద్ కార్పొరేటర్ నరసింహారెడ్డి, హయత్ నగర్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ మాజీ కార్పొరేటర్ విటల్ రెడ్డి, హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ తిరుమల్ రెడ్డి ఎల్బీనగర్ సీఐ రామాంజనేయులు , శ్రీ బాలాజీ అసోసియేటివ్ ఎండి శివ నాయక్, లంబాడి విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు బాలు నాయక్ , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు ఆల్ఫా మెగా మార్ట్ ఫౌండర్ ప్రసాద్ %ద% సాయి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ సరుకులు సామాన్యునికి అందుబాటులో ఉండే విధంగా ఆల్ఫా మెగా మార్ట్ లో ఉంటుందని ప్రజలకు అందుబాటు ధరలో నాణ్యమైన రేట్లు ఉంటాయని ఒకసారి వచ్చి స్టోర్ ను విజిట్ చేయాలని మీ అందరి ఆశీస్సులు మళ్ళీ ఉంటే ఇంకో స్టోరీని ప్రారంభిస్తామని కోరారు.

# మీ యెక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి

● టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్



15ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి( పెంచలయ్య ) సోమవారం రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈతముక్కల - పల్లేపాలెం, రెడ్డిపాలెం గ్రామాల్లో ఇంటి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి నన్ను ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలనిదామచర్ల జనార్దన్ అన్నారు ఎన్నికల ప్రచారం చేస్తున్న వారిలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు సతీమణి శ్రీమతి దామచర్ల నాగ సత్యలతమ్మ, మరియు కుమార్తె దామచర్ల అనీషా లక్ష్మి గారు మరియు మాగుంట శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ వారసత్వ రాజకీయాలలో నల్గొండ మొదటి స్థానంలో ఉంది





## బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనంలో పార్లమెంటు అభ్యర్థి శానం పూడి సైదిరెడ్డి


సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 15:కాంగ్రెస్ వారసత్వ రాజకీయాలలో నల్లగొండ మొదటి స్థానంలో ఉందని నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు

భారతీయ జనతా పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ హుజూర్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సమ్మేళనంలో నల్లగొండ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని అధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణలో కాంగ్రెస్ గెలిచింది చేసింది ఏమీ లేదని ఆరు గ్యారెంటీలు 60 అబద్ధాలు అని ప్రజలకు సూచించారని అన్నారు. కాంగ్రెస్ వారసత్వ రాజకీయాలలో నల్గొండ జిల్లాలో మొదటి స్థానంలో ఉందని కోమటిరెడ్డి బ్రదర్స్ లో ఒకరు మంత్రి ఒకరు ఎమ్మెల్యే,ఉత్తమ్ కుటుంబంలో ఒకరు మంత్రి ఒకరు ఎమ్మెల్యే, జానారెడ్డి కుటుంబంలో చిన్న కొడుకు కొడుకు ఎమ్మెల్యే పెద్ద కొడుకుకి ఎంపీ, కంచర్ల కుటుంబంలో అన్న ఎంపీ అభ్యర్థిగా తమ్ముడు మాజీ ఎమ్మెల్యే ఈ కుటుంబ రాజకీయాలను స్వస్తి పలకాలని సూచించారు

రేపు జరగబోయే శ్రీరామనవమి హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రతి ఒక్కరికి తెలియజేశారు

దేశంలో బిజెపి 400 స్థానాలను గెలుస్తుంది దాంట్లో నల్లగొండ గెలవబోతుందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొగ్గా భాగ్యరెడ్డి పార్లమెంట్ ప్రబారి చాడ శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర నాయకురాలు చల్ల శ్రీలత రెడ్డి అసెంబ్లీ ప్రబారి రమేష్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల నాగేష్ అసెంబ్లీ కన్వీనర్ నరేష్ అసెంబ్లీ కో కన్వీనర్ కొండబోయిన వీరబాబు కోఆర్డినేటర్ పత్తిపాటి విజయ్ మేళ్లచెరువు కోఆర్డినేటర్ తుమ్మల శ్రీను ,చింతలపూడి ఉమామహేశ్వర్ రావు మట్టంపల్లి కోఆర్డినేటర్ నరి నాయక్ గండిపల్లి కోఆర్డినేటర్ బాల వెంకటేశ్వర్లు నేరేడుచర్ల కోఆర్డినేటర్ పాకల వెంకటేశ్వర్లు పాలకీడు కోఆర్డినేటర్ కాటూరి శేషగిరి రావు జిల్లా నాయకులు పట్టణ నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 30,000 ఆర్థిక సహాయం అందజేత



15ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య) దర్శి నియెజక వర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదేశాల మేరకు 7వ తేదీ జగనన్న బస్ యాత్ర మేమంతా సిద్ధం ప్రోగ్రామ్ లో ఈస్ట్ గంగవరం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త.యస్ డి షరీఫ్ కుమారుడు తీవ్రగాయలపాలయ్యడు. ఔట్లు కాల్చే తరుణంలో మంటలు అంటుకున్నా విష్యం తెలుసుకొని తాళ్లూరు మండల ఇన్చార్జిలు మస్తాన్ రెడ్డి ,నరసింహ రెడ్డి వారి నివాసానికి వెల్లి 30000 వేలు ఆర్థిక సహాయం చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు ప్రజా ప్రతినిధులు గ్రామ నాయకులు పాల్గొన్నారు దర్శి నియెజక వర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదేశాల మేరకు తూర్పు గంగవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు చాట్ల బాలకోటయ్య కు బైక్ మీద నుంచి పడి కాలు విరగటం జరిగింది విషయం తెలుసుకొని తాళ్లూరు మండల ఇన్చార్జిలు మస్తాన్ రెడ్డి,నరసింహ రెడ్డి, వారి నివాసానికి వెల్లి 20000 వేలు ఆర్థిక సహాయం చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు ప్రజా ప్రతినిధులు గ్రామ నాయకులు పాల్గొన్నారు

## రాబోయే ఎన్నికలు చాలా కీలకం

- ఎం యల్ ఏ అభ్యర్థి దామచర్ల జనార్దన్




15ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )రాబోయే ఎన్నికలు టీడీపీ పార్టీకి చాలా ముఖ్యమని టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ అన్నారు సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సాయంత్రం ఒంగోలు మండలం చింతాయిగారిపాలెం, పెద్ద దేవరంపాడు గ్రామాల నందు ప్రచారంలో పాల్గొనడం జరిగినది.ముందుగా చింతాయిగారిపాలెం గ్రామంలో వైసీపీ వార్డ్ మెంబెర్ సింగూతు గౌతమ్, నాయుడు అశోక్, సింగూతు నాగేంద్ర, కొక్కిలగడ్డ రాఘవ, షేరు శ్రీను గార్లు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్దన్ రావు ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరడం జరిగినది. వారితో పాటు వారి అనుచరులు మరియు కుటుంబ సభ్యులు సుమారుగా 50 మంది వైసీపీ ని వీడి టీడీపీ లోకి రావడం జరిగినది.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ రాబోవు ఎలక్షన్స్ ఈ రాష్ట్రానికి మరియు ఒంగోలు నియోజక వర్గానికి చాలా కీలకం, మీరందరు కష్టపడి పనిచేసి ఏక్కువ మెజారిటీ వచ్చేలా పనిచేయాలని నాయకుల ని మరియు కార్యకర్తల ని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో పోలవరపు వెంకట రామయ్య,నల్లమోతు బాల గంగాధర్,ముప్పవరపు శ్రీను,చాపల సోమరాజు,సింగూతు ఏడుకొండలు, సింగూతు గోవిందు, వడ్లమూడి బాలాజీ, కిలారి కోటి,మండల మరియు గ్రామ కమిటీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నడం జరిగినది.

## గర్భిణీ, బాలింతలకు పౌష్టిక ఆహారం అందజేత



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 15: అంబేద్కర్ జయంతి సందర్భంగా హుజూర్ నగర్ తిలక్నగర్ లో ఉన్నటువంటి అంగన్వాడి స్కూల్లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం తిలక్నగర్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి యోహాన్ మాట్లాడుతూ

అంగన్వాడి స్కూల్లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు 15 మందికి యాపిల్స్ బ్రెడ్స్ అరటి పండ్లు ఖర్జూర పండ్ల ప్యాకింగ్ అంబేద్కర్ కమిటీ తరపున అందజేయడం మాకు సంతోషంగా ఉందని మా కాలని పెద్దలు మాట్లాడుతూ తిలక్నగర్ లో అందరికీ ఆదర్శంగా ఐదు సంవత్సరాల క్రితం అంబేద్కర్ విగ్రహం వేయడం జరిగింది అప్పటినుంచి తిలక్నగర్ పరిధిలో ఎవరు చనిపోయిన ఏ ఆపద ఉన్న అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ తరఫున ఎటువంటి సంధాలు విరాళాలు అడగకుండా కేవలం స్వచ్ఛందంగా అంబేద్కర్ కమిటీ తరఫున ప్రతి విషయంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నామని అంబేద్కర్ గారి ఆశయాన్ని మాటల్లోనే కాకుండా ఆయన అడుగుజాడల్లో కూడా ప్రతి ఒక్కరూ ఆయనకు కీర్తి తెచ్చే విధంగా ఉండాలని ఇప్పుడే కాదు ఎప్పుడైనా తిలక్నగర్ ఎవరికి ఏ ఆపదలో ఉన్న అంబేద్కర్ చేయూత తరపున మేము సిద్ధం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఇట్టి మల్ల రేణుక. కోల్లపూడి దయాకర్. పెద్ద మాలలు కమిటీ. కోలపుడి కళ్యాణ్. మామిడి ఇమ్మానుయేలు. కుడితొట్టి ఇర్మియ. కోలపూడి ఏసురత్నం. కోల్లపూడి డేవిడ్. ఆకుల రాము. మామిడి అశోక్. మామిడి బెంజిమెన్. కోల్లపూడి జాన్ వెస్లీ. మామిడి రాజేష్. కోల్లపూడి ఇస్సాక్. కోల్లపూడి షడ్రక్. దగ్గుబాటి పేతురు. మామిడి ఇశ్రాయేలు. కుడితొట్టి అబ్రహం. మామిడి అనిల్. మనోజ్. బిట్టు మహిళలు. ఆర్డి భారతమ్మ. కోల్లపూడి పద్మ. మామిడి నీలమ్మ. మామిడి కాంతమ్మ. మామిడి పద్మ. కోల్లపూడి జ్యోతి కుమారి. మామిడి కుమారి. కుడితొట్టి వినోద. కోల్లపూడి శ్రీవిద్య. కులుకులపల్లి సుబ్బు. జ్ఞానమ్మ. బయమ్మ. సురేఖ. జీవమ్మ చాలామంది పాల్గొని. అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ వారిని అభినందించారు.

# భువనగిరి పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా

# నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి..

**జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 15:భువనగిరి పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే నోడల్ అధికారులకు సూచించారు.సోమవారం నాడు కాన్ఫరెన్స్ హాల్లో ఆయన ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశమై మాట్లాడుతూ...నోడల్ అధికారులు ఎన్నికల నిబంధనలు, ఎన్నికల నియామవాళిని ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి కావలసిన అన్ని రకాల మెటీరియల్ సిద్ధంగా ఉంచాలని,ఎన్నికల సిబ్బందిని తరలించే వాహనాలు ఏర్పాటు చేయాలని, వాహనాల ఫిట్ నెస్ పరీక్షించి సిద్ధం చేయాలని, అలాగే సెక్టోరియల్ అధికారుల వాహనాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల కోడ్ పర్యవేక్షించే టీములు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, "సి"విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, " సువిధ " యాప్ ద్వారా రాజకీయ సభలు, ర్యాలీలు, వివిధ శాఖలు ఇవ్వాల్సిన అనుమతులను నిబంధనల ప్రకారం ముందు వచ్చిన వారికి ముందు విధానంలో సకాలంలో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనల ప్రకారము జప్తు చేసిన నగదు, వస్తువులను స్క్వాడ్ టీములు, పోలీస్ అధికారులు సమన్వయంతో సీజర్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. నియోజకవర్గాలకు సంబంధించిన %వీజజ% టీములు సమన్వయం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు కావలసిన వసతులు, వీల్ చైర్ల పట్ల చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఓటు వేసేలా స్వీప్ ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేయాలని, నోడల్ అధికారులు సమన్వయంతో



ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు.జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, భువనగిరి ఆర్.డి.ఓ. అమరేందర్, అడిషనల్ డీసీపీ,లా అండ్ ఆర్డర్ నోడల్ అధికారి సి.హెచ్.లక్ష్మీనారాయణ,జిల్లా విద్యాశాఖ అధికారి, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి కే.నారాయణరెడ్డి, అడిషనల్ డి. ఆర్.డి.ఓ., ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి జి.సురేష్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ,ఐటీ నోడల్ అధికారి జి. వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్తు డిప్యూటీ సీఈవో, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ అధికారి డి.విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి, మీడియా నోడల్ అధికారి పి.వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి, కమ్యూనికేషన్ ప్లాన్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి, కంప్లైంట్స్ రిడ్రెస్సెల్, ఓటర్ హెల్ప్ లైన్ నోడల్ అధికారి ఆర్.సునంద, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి, పిడబ్ల్యుడి ఓటర్ల నోడల్ అధికారి కే.కృష్ణవేణి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరు, ఏ.ఎం. ఎఫ్., స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్స్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఫైర్ ఆఫీసర్, ఫైర్ సేఫ్టీ నోడల్ అధికారి అశోక్, జిల్లా రవాణా అధికారి శ్యాంప్రసాద్, ట్రైనింగ్ మానేజ్మెంట్, జిల్లాపరిషత్ సి.ఇ.ఓ. శోభారాణి, మెటీరియల్ మానేజ్మెంట్, ఇ.డి.ఎం. సాయి కుమార్, హ్యాండ్లూమ్ ఏ.డి. విద్యాసాగర్, స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. ఏ. క్రిష్ణన్, ఎక్సపెండించర్ మానేజ్మెన్ట్, జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వర్ రెడ్డి, ఎలక్టోరల్ రోల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, అబ్సర్వర్ నోడల్ అధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస రెడ్డి, ఫైర్ సేఫ్టీ నోడల్ అధికారి అశోక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరచారి,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18 న జనగామలో జరిగే సమాచార హక్కు

# చట్టం అవగాహన సదస్సును విజయవంతం చేయాలి....




**సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఖుర్షీద్ పాషా**

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 15:సమాచార హక్కు చట్టంపై ఈ నెల 18 న గురువారం రోజున జనగామ జిల్లా కేంద్రం లోని,హైదరాబాద్ రోడ్డు లో గల విజయా ఫంక్షన్ హాల్ లో ఉదయం 11గంటలకు జరిగే ఆర్టీఐ సదస్సును విజయవంతం చేయాలని సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి ,ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్బంగా ఆయన జనగామ లో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాచార హక్కుచట్టం ప్రాధాన్యత గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రశ్నించడం ద్వారానే,అర్హులకు ప్రభుత్వ పథకాలు అంద గలుగుతాయన్నారు.పారదర్శక పాలన జవాబుదారీ తనం ఆర్టీఐ చట్టం తోనే సాధ్యమన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని కూకటి వేళ్ళతో పెకిలించి వేయాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డా. వర్రె వెంకటేశ్వర్లు,చీఫ్ రిటైర్డ్ ఇంజనీర్ ఎం. ఏ.కరీం,హైకోర్టు అడ్వకేట్ ,ఆజాద్ హింద్ ఫౌజ్ జాతీయ అధ్యక్షులు ఎం. ఎ. ముజీబ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ,సమాచార వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డా.యర్రమాద కృష్ణారెడ్డి, మాజీ ప్రజా ప్రతి నిధుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహనరావు,సీనియర్ అడ్వకేట్ సాదిక్ అలి,అనిల్ కుమార్, సమాచార హక్కు చట్టం రాష్ట్ర,జిల్లా,మండల కమిటీ సభ్యులు మొహమ్మద్ గ్యాస్, పోతుగంటి సంపత్, చింతకింది వెంకటేశ్వర్లు,మొహమ్మద్ బాబు,కుదుదుల యాదగిరి, తదితరులు హాజర్ కానున్నారన్నారు.

# చోడవరంలో మేమంతా సిద్ధం




- అభివృద్ధికి, విధ్వంసానికి తేడా ను వైసీపీ నాయకులు ప్రతి ఇంటికి తెలియజేయండి..ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి.
- సిఎం రమేష్ కు ఢిల్లి తెలియడం కాదు, జిల్లాలో ఏ గల్లి ఎక్కడుందో తెలుసుకో..ఎంపీ అభ్యర్థి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు.
- వైయస్ఆర్సీపీ చోడవరం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం

అనకాపల్లి సి కే న్యూస్ :
ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి రాష్ట్రంలో అధికారాన్ని తేదికించుకోవాలని ఒక అభద్రత భావంతో రౌడీ మూకలను తయారు చేసి సీఎం జగన్మోహన్ రెడ్డి మీద హత్యాయత్నానికి పాల్పడ్డారని, నియోజకవర్గాల్లోని 4 మండలాల్లో ప్రతి ఇంటికి కార్యకర్తలు వెళ్ళి సంక్షేమ పథకాలను, చేసిన మంచిని వివరించాలని కార్యకర్తలకు సూచన చేశారు. స్థానిక నాయకత్వాన్ని బలపరిచి నాయకులు కార్యకర్తలు విజయం దిశగా కృషి చేయాలని ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చోడవరం వైసిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన తెలిపారు.

డిప్యూటి సీఎం బూడి ముత్యాలనాయుడు పార్టీ కార్యకర్తలు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం నిరంతర కృషి చేయాలి మనకు కావాల్సిన సలహాలు సూచనలు అన్నదండలు ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి సూచనలతో ముందుకు సాగాలని, ఏ గడపకు వెళ్ళిన అక్క చెల్లెమ్మ అవ్వ తాతలు పొందుకున్న సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆదరిస్తున్నారని,
ఫోర్జరీ సంతకాలతో అడ్డదారిలో సంపాదించడని,
100 కోట్లు పెట్టుబడితో వేల కోట్లు సంపాదించాలనే ఆలోచనతో ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ఉన్నాడని,
ఇన్నాళ్లు ఎంపీగా ఉండి కూడా ఏనాడు ప్రత్యేక హోదా గురించి మాట్లాడిన వ్యక్తి నేడు అనకాపల్లి అభివృద్ధి గురించి మాట్లాడం విడ్డూరమని,అభివృద్ధి అంటే ఢిల్లీ గల్లీలో తిరగడం కాదని జిల్లాలోని సమస్యలు వెతికి పరిష్కరించాలని, అలాంటి ఆలోచన సియం రమేశ్ కు లేదని అన్నారు.
సీఎం రమేష్ కు టిడిపి భావజలమే తప్ప బిజెపి భావజాలం ఏ కోశానా లేదని,గ్రామాల్లో ఉన్నటువంటి చిన్నపాటి సమస్య దగ్గర నుండి అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా పూర్తి అవగాహన కలిగిన నాయకుడు మాత్రమే ఓటేసి గెలిపించుకోవాలని కోరారు.
ప్రస్తుతం అందుబాటులో ఉన్న విధంగానే భవిష్యత్తులో కూడా ప్రజానీకానికి అందుబాటులో ఉంటానని తెలిపారు.

ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరంలో వైసీపీ నాయకులు పార్టీని నమ్ముకున్నావారని, ప్రతిపక్షాల వాళ్ళకి కళ్ళు తెరిచే విధంగా మనందరం కూడా ఒక్కొక్కరు ఒక్కో సైనికుడిగా మారి జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ విజయం సాధించవలసిన అవసరం ఎంతైనా ఉందని వైసీపీ ముఖ్య నాయకులకు స్థానిక ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అదే విధంగా ఈరోజు ప్రతి పేదవాడు హాయిగా ఐదు వేళ్ళూ నోట్లో వెల్తున్నాయి అంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవ వల్ల ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా ?3 లక్షల నుండి 5 లక్షలు లబ్ది పొందారని, తమిళనాడు ముఖ్యమంత్రి కూడా ఒక బృందాన్ని పంపించి రాష్ట్రంలో అమలు చేస్తున్న విధి విధానాలను తెలుసుకుని వారి రాష్ట్రంలో అమలు చేయాలనుకోవడం గమనార్హం అని, సియం జగన్ పై జరిగిన దాడిని ఖండించారు.

వైసిపి పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్

టీడీపీ ప్రభుత్వ హయాంలో హామీలు నెరవేర్చకుండా అన్ని చెప్పి మోసం చేసి మరి మళ్ళీ 2019 విడిపోయి మళ్ళీ 2002లో కలిసి ఇదే మళ్లీ కోటమ్మ ఏర్పడి జగన్మోహన్ రెడ్డిని ఓడించడానికి కొట్టాలు కుతంత్రాలు పడుతున్నారు అందరికీ ఉంది ఈ సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలన్న రైతు భరోసాలు కొనసాగాలన్న సచివాలయం ప్రజలకు సేవలు అందించాలని అవినీతి లేకుండా రాజకీయాలకతీతంగా పార్టీలకు ప్రతి పేదవారికి మేలు జరగాలన్న మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి మీ మీ గ్రామాల్లో డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయడం ద్వారా జరిగింది చెప్పడానికి.తెలుసుకోగలరు. స్థానికుడు పిలిస్తే పలికే వ్యక్తి గెలుస్తాడు. వాళ్ళు బ్రతికి ఎవరు చేయి చాపకుండా సీఎం రమేష్ ఇంటికి పంపించడానికి ప్రదర్శితంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి, నాలుగు మండలాల జడ్పిటిసిలు ఎంపీపీలు పార్టీ అధ్యక్షులు వార్డు సభ్యులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజమౌళి తర్వాత మహేష్ ప్లాన్ అదేనా..?




కొన్ని కాంబినేషన్స్ ఎన్నిసార్లు కలిసి పనిచేసినా ఆడియన్స్ కు ఫ్యాన్స్ కు అదో స్పెషల్ ట్రీట్ అన్నట్టే ఉంటుంది. టాలీవుడ్ లో అలాంటి క్రేజీ కాంబినేషన్స్ చాలా ఉన్నాయి. అలాంటి కంబోలో ఒకటి త్రివిక్రం, మహేష్. అతడు, ఖలేజా సినిమాలు చేసిన ఈ ఇద్దరు ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ గుంటూరు కారం తో మరోసారి అదరగొట్టారు. త్రివిక్రం సినిమా ఎప్పుడు చేసినా మహేష్ కొత్తగా కనిపిస్తాడు. అది చేసిన 3 సినిమాల్లో ప్రూవ్ అయ్యింది. గుంటూరు కారం లో తమణ పాత్రలో సరికొత్త మహేష్ కనిపించాడు. ముఖ్యంగా డైలాగులు, యాక్షన్ మాత్రమే కాదు ఈసారి డాన్స్ లతో కూడా దుమ్ము దులిపేశాడు. అందుకే త్రివిక్రమ్ మహేష్ కాంబో సినిమా అనగానే ఫ్యాన్స్ లో ఒక క్రేజ్ ఉంటుంది. గుంటూరు కారం తర్వాత మహేష్ రాజమౌళితో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా గురించి ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ మొదలు కాగా త్వరలోనే సినిమాకు సంబంధించిన వర్క్ షాప్ మొదలవుతుందని తెలుస్తుంది. రాజమౌళి సినిమాతో మహేష్ పాన్ ఇండియా కాదు పాన్ వరల్డ్ వైడ్ క్రేజ్ తెచ్చుకుంటాడని చెప్పడంలో సందేహం లేదు. రాజమౌళి సినిమా తర్వాత మహేష్ మళ్లీ త్రివిక్రమ్ తో సినిమా ప్లాన్ చేస్తున్నాడని తెలుస్తుంది. అతడు, ఖలేజా సినిమాల తర్వాత దాదాపు పుష్కర కాలం గ్యాప్ తీసుకున్న ఈ ఇద్దరు ఈసారి అంత గ్యాప్ లేకుండా జక్కన్న సినిమా పూర్తి కాగానే సినిమా చేయాలని అనుకుంటున్నారట. గుంటూరు కారం తర్వాత మహేష్ అల్లు అర్జున్ తో సినిమాకు సిద్ధమవుతున్నాడు. ఈ సినిమాను కూడా పాన్ ఇండియా లెవెల్ లో ప్లాన్ చేస్తున్నాడట అల్లు అర్జున్. ఇక ఈ మూవీ తర్వాత మరోసారి త్రివిక్రమ్, మహేష్ కలిసి పనిచేస్తారని తెలుస్తుంది. త్రివిక్రమ్ తో సినిమా అంటే మహేష్ ఎప్పుడు రెడీ అనేస్తాడు. గుంటూరు కారం సక్సెస్ ఈ కాంబోపై క్రేజ్ మరింత పెంచేసింది. రాజమౌళి సినిమా అది రెండు మూడేళ్లు పట్టినా మహేష్ 29వ సినిమా తర్వాత 30వ సినిమా మాత్రం త్రివిక్రమ్ తోనే ఫిక్స్ అని ఫిల్మ్ నగర్ టాక్. అల్లు అర్జున్ సినిమా తర్వాత మహేష్ రాజమౌళి సినిమా పూర్తి కాకపోతే ఈలోగా పవన్ తో సినిమా చేసి ఆ తర్వాత మహేష్ కోసం రెడీగా ఉంటాడు త్రివిక్రమ్. సూపర్ హిట్ కాంబో కాబట్టి ఈ కలయిక ఎప్పటికీ స్పెషలే అని చెప్పొచ్చు.ఖ

**రష్మిక మందన్న ఇన్‌స్టాగ్రామ్‌ను చీరలో మండించింది**



## ఐకానిక్ మౌని రాయ్, ఫ్యాషన్‌లో మాస్టర్ క్లాస్



## కలర్ఫుల్ మంచు లక్ష్మి.. హై గ్లామర్ ట్రీట్



నిర్మాత గానే కాకుండా నటిగా యాంకర్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును అందుకున్న వారిలో మంచు లక్ష్మి కూడా టాప్ లిస్టులో ఉంటారు అని చెప్పవచ్చు. మొదట పలు రియాలిటీ షో లతో కూడా ఆమె చాలా బిజీగా కనిపించేవారు. ఇక ఆ తర్వాత నటిగా తనలోని సరికొత్త టాలెంట్ను బయటపెట్టింది. ఆమె మొదటి సినిమా అనగనగా ఒకదీరుడు కమర్షియల్ గా అంతగా సక్సెస్ కాక పోయినప్పటికీ నటిగా మాత్రం మంచు లక్ష్మి మంచి గుర్తింపును అందుకుంది. ఇక తర్వాత నిర్మాతగా కూడా డిఫరెంట్ సినిమాలను నిర్మించే ప్రయత్నం చేశారు. అక్కడ కూడా ఆమెకు పెద్దగా సక్సెస్ ఏమి రాలేదు. అయినప్పటికీ ఏమాత్రం నిరుత్సాహపడకుండా సరికొత్త తరహాలోనే ముందుకు సాగుతూ ఉన్నారు. ఇక సోషల్ మీడియాలోకి అడుగు పెట్టిన తర్వాత మంచు లక్ష్మి తన గ్లామర్ తో కూడా ఆశ్చర్యపరిచేలా దర్శనం ఇస్తోంది. రీసెంట్ గా ఆమె మరోసారి హై గ్లామర్ తో ఫాలోవర్స్ కు షాక్ అయితే ఇచ్చింది. కలర్ఫుల్ డ్రెస్సులో మంచు లక్ష్మి తన నడుము అందాలను ఎద అందాలతో సరికొత్తగా స్టిల్ ఇచ్చింది. ఇక ముఖ్యంగా ఆమె స్టైల్ కూడా ఆ ఫోటోలో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. మంచు లక్ష్మి ఎలాంటి డ్రెస్ వేసినా కూడా అందంగా ఉంటుంది అంటూ ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. నటిగా అయితే ఆమె స్క్రీన్ పై పెద్దగా నిరుత్సాహ పరచలేదు. కాబట్టి మళ్ళీ వెండితెరపై డిఫరెంట్ క్యారెక్టర్స్ లో కనిపించాలి అని ఫాలోవర్స్ కోరుకుంటున్నారు. ఇక మంచు లక్ష్మి మాత్రం సరైన కథ దొరికితే కానీ సినిమాలు చేయడానికి ఒప్పుకోవడం లేదు. అంతే కాకుండా కథ ఏదైనా సరే తన పాత్ర కూడా చాలా బలంగా ఉండాలి అని జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇక ఆ మధ్య లేడి ఓరియెంటెడ్ గా కూడా ఒక సినిమా చేయడానికి ఒప్పుకుంది. కానీ మళ్ళీ ఏమైందో ఆ ప్రాజెక్టు గురించి ఆమె పెద్దగా అప్డేట్ అయితే ఇవ్వలేదు. ఇక ఇప్పుడు సోషల్ మీడియాలో ఈ తరహాలో ఆమె తన ఫాలోవర్స్ సంఖ్యను పెంచుకుంటుంది. అంతే కాకుండా యూట్యూబ్ ఛానల్ ద్వారా కూడా తన లైఫ్ స్టైల్ గురించి మరిన్ని విషయాలను షేర్ చేసుకుంటోంది. చూడాలి మరి అమ్మడు రాబోయే రోజుల్లో ఎలాంటి క్రేజ్ అందుకుంటుందో.